Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

మంగళవారం, డిసెంబర్ 31, 2024 | సంపుటి - 20 | సంచిక 93 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.







## ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో పడకండి

### యువతకు ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ హెచ్చరిక

హైదరాబాద్ : బెట్టింగ్ యాప్‌లు ఎంతో మంది ప్రాణాలను బలి తీసుకుంటు న్నాయని టీజీఆర్టీసీ ఎండీ, ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ అన్నారు. కాసులకు కక్కుర్తిపడి వాటికి ప్రచారం చేయొద్దని సోషల్ మిడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఆయన సూచించారు. ఈమేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు. 2లో

# మన్మోహన్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి


## మన్మోహన్‌కు శాసనభ ఘన నివాళి

### భారతరత్న ఇవ్వాలంటూ ప్రత్యేక తీర్మానం

### ఆర్థిక రూపశిల్పి అని కొనియాడిన సిఎం రేవంత్

### మన్మోహన్ దేశ గతిని మార్చిన నేత అని మంత్రుల కితాబు

దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘనంగా నివాళి అర్పించింది. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆయన సేవలను కొనియాడుతూ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు. మన్మోహన్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. మన్మోహన్ మృతి నేపథ్యంలో తెలంగాణశాసనసభ ప్రత్యేక సమావేశంలో ఆయన సంతాప తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడారు. మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సలహాదారుగా, ఆర్బీఐ గవర్నర్‌గా పని చేశారని చెప్పారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ చైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు.



హైదరాబాద్ : 1991-96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన ఊపిరిలూదారని సీఎం వివరించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా తెలంగాణ ఏర్పడింది. మన్మోహన్ సింగ్ ఎల్‌పీజీ విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థను స్థిరంగా నిలిపారు. 2004-14 మధ్య ప్రధానిగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. ఉపాధిహామీ, ఆర్టీఐ, ఎన్‌హెచ్‌ఆర్‌ఎంను ప్రారంభించారు. ఆర్థిక స్థితిగతులు మార్చే నిర్మాణాత్మక సంస్కరణలు ప్రవేశ పెట్టారని సిఎం అన్నారు. సామాజిక విప్లవ కార్యక్రమమైన ఆధార్‌ను మన్మోహన్ ప్రారంభించారు. సరళీకృత ఆర్థిక విధానాలు తెచ్చి ప్రపంచంతో పోటీపడేలా పునాది వేశారు. ఆయన సేవలు భావితరాలు గుర్తుంచుకోవాలి. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఈ సభ తీర్మానం చేస్తోంది. ప్రపంచం గర్వించదగ్గ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు. ఆయన నీతి, నిజాయతీ, నిబద్ధత కలిగిన నేత. జీవితాన్ని దేశానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి. ప్రధాని సహా అనేక హోదాల్లో ఉన్నా నిరాడంబరంగా జీవించారు. ఉపాధిహామీ పథకాన్ని అనంతపురం, మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం. 2013లో భూసేకరణ చట్టం తెచ్చి 2లో

## న్యూ ఇయర్ వేడుకలకు పటిష్ఠ ఏర్పాట్లు

### సైబరాబాద్ పరిధిలో ఫ్లై ఓవర్ల మూసివేత

### డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు యధాతథం

### అర్ధరాత్రి వరకు మెట్రో రైల్ సర్వీసులు



హైదరాబాద్ : ఆంగ్ల నూతన సంవత్సరాది మరికొన్ని గంటల్లో రానుంది. ఈ క్రమంలో ప్రపంచమంతా వేడుకలకు సిద్ధం అవుతుంది. న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ఆంక్షలు విధించారు. డిసెంబరు 31 రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఐటీ కారిడార్‌లో ఫ్లై వర్లను మూసివేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఓఆర్ఆర్‌పై భారీ వాహనాలు, ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనాలను మాత్రమే అనుమతిస్తామన్నారు. 2

## మహా కుంభమేళాకు భారీ ఏర్పాట్లు

### 160,000 టెంట్లు, 150,000 టాయిలెట్లు, 1250 కిలోమీటర్ల పైపులైన్



మిగతాది 2లో

## మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పివి

- రాజకీయాలకు అతీతంగా ఆర్థిక బాధ్యతలు అప్పగించిన పివి
- మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలన్నతీర్మానానికి ఆమోదం
- పివికి కూడా ఢిల్లీలో గుర్తింపు దక్కాలని కోరిన కెటిఆర్



2

## దేశ ఆర్థిక వ్యవస్థకు దిశ చూపిన దార్శనికుడు

- మన్మోహన్‌కు నివాళి కార్యక్రమంలో హరీష్ రావు
- స్కిల్ వర్సిటీకి పివి పేరు పెట్టాలని డిమాండ్



2

## హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం


- అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెల్లడి
- ఆర్‌డిఐలో కీలక సంస్కరణ చేశారన్న పొన్నం

హైదరాబాద్ : తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జీవిత చరిత్ర తెలిపేలా స్మారకం ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ మన్మోహన్ సింగ్ విగ్రహాలు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ఇటీవల మరణించిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపేందుకు తెలంగాణ అసెంబ్లీ సోమవారం ప్రత్యేకంగా భేటీ అయ్యింది. 2లో

## రేవంత్ఎందులోగొప్పో పవన్‌కే తెలియాలి

### పుష్ప-2 కలెక్షన్లలో రేవంత్‌కు 14శాతం వాటా

### కేంద్రమంత్రి బండి సంచలన కామెంట్స్




కరీంనగర్ : ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందిం చారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పరోక్షంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు గొప్పో పవన్ కల్యాణ్‌కే తెలియాలని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లుగా పవన్ కల్యాణ్ భావిస్తున్నారా అని ప్రశ్నించారు. పుష్ప -2 మూవీ కలెక్షన్లలో రేవంత్‌కు 14 శాతం వాటా ముట్టిందేమోననే అనుమానం తనకు ఉందని సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ ఎందుకు పెట్టారంటే.. అల్లు అర్జున్ కోసం అన్నట్లుగా ఉందని విమర్శించారు. 2లో

## మదర్ డెయిరీకి శరాఘాతం

- విజయ డెయిరీ నెయ్యి వాడకానికి ఆదేశం
- ప్రభుత్వ నిర్ణయంతో నష్టాల్లోకి వెళ్లనున్న మదర్




యాదగిరిగుట్ట : రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో లడ్డూలు, ఇతర ప్రసాదాల తయారీకి వినియోగించే నెయ్యిని ఇకపై విజయ డెయిరీ నుంచి కొనుగోలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. 2

## హైదరాబాద్‌లో సత్య నాదెళ్ల



### మర్యాదపూర్వకంగా కలిసిన సిఎం రేవంత్

### ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులకు వినతి

హైదరాబాద్ : తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టా లని మైక్రోసాఫ్ట్ సిఇవో సత్యనాదెళ్లను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమ య్యారు. సత్య నాదెళ్లను ఆయన నివాసంలో మంత్రు లు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీఎస్ శాంతి కుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ ప్రతిపాదనలు.. ఏఐ సిటీలో ఆర్‌అండ్‌డీ ఏర్పాటుకు సహకారంపై చర్చించారు. క్లౌడ్ కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చర్చిస్తూ.. క్లౌడ్ కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో 2




## రైతులతో చర్చలకు సిద్ధమైన కేంద్రం

### జనవరి 3న చర్చలకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ : రైతులతో చర్చలు జరిపేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎంఎస్‌పిపై మొదటి రౌండ్ చర్చల కోసం జనవరి 3న సుప్రీం కమిటీ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం)ని ఆహ్వానించింది. రిటైర్డ్ జస్టిస్ నవాబ్ సింగ్ అధ్యక్షతన ఏర్పడిన ఈ సుప్రీంకోర్టు కమిటీ రైతులతో చర్చలు జరపనుంది. ఎస్‌కెఎం ఈ ఆహ్వానాన్ని అంగీకరించిందని ఎస్‌కెఎం జాతీయ సమన్వయ కమిటీ సభ్యులు రమిందర్ సింగ్ పాటియాలా తెలిపారు. పంటలకు ఎంఎస్‌పి (కనీస మద్దతు ధర)కి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధ హామీ కల్పించాలంటూ పంజాబ్, హర్యానా ప్రభుత్వాలు గత కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర విభాగం), కిసాన్ మజ్దూర్ మోర్చాలు డిసెంబర్ 30 బంద్‌కు పిలుపునిచ్చాయి. సోమవారం ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు బంద్ కొనసాగనుంది.

మిగతా 2లో

## ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో పడకండి

'రాత్రికి రాత్రే కోటీశ్వరులు కావొచ్చని.. ఇన్‌ఫ్లుయెన్సర్లు సోషల్ మీడియాలో విడుదల చేసే వీడియోల వల్ల అమాయకులు ఆన్‌లైన్ బెట్టింగ్ మహమ్మారికి బానిసలవుతున్నారు. బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. స్వలాభం కోసం ప్రజాశ్రేయస్సును విస్మరించడం ఎంత వరకు సమంజసం? సమాజ క్షేమం పట్టని మీ పెడధోరణులు క్షమించరానివి. కష్టపడకుండానే కాసులు పోగేసుకోవాలన్న ఆలోచన అనర్థమని యువత గుర్తించాలి. స్వార్థ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల మాటలు నమ్మి ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో పడకండి. ఇలాంటి సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండండి' అని సజ్జనార్ పేర్కొన్నారు.

## దేశ ఆర్థిక వ్యవస్థకు దిశ చూపిన దార్శనికుడు

హైదరాబాద్ : దేశ ఆర్థిక వ్యవస్థకు దశ, దిశ చూపిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆయనపై పీవీ నరసింహా రావు పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయలేదని చెప్పారు. లైసెన్స్ రాజ్, పర్మిషన్ రాజ్, కోటా రాజ్ విధానాలకు మన్మోహన్ స్వస్తి పలికారని తెలిపారు. అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమైంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సభ నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. యూపీఏ హయాంలో ఎన్నో కుంభకోణాలు జరిగినట్లు వార్తలొచ్చాయి. కానీ ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్‌పై ఒక్క అవినీతి ఆరోపణ రాలేదని గుర్తుచేశారు. మన్మోహన్ సింగ్ జీవితం దేశ సేవలో ధన్యమైందని చెప్పారు. ఆయన సేవలను గుర్తుంచుకునేలా ప్రభుత్వాలు ఏం చేసినా బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తుందని వెల్లడించారు. పీవీ ఖ్యాతిని చాటేలా బీఆర్ఎస్ ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని, స్కిల్ వర్సిటీకి నరసింహారావు పేరు పెట్టాలని ప్రతిపాదించారు. భారత రత్నకు మన్మోహన్ సింగ్ 100 శాతం అర్హులేనని చెప్పారు. ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని బీఆర్ఎస్ కోరుతున్నదని తెలిపారు. గతంలో పీవీకి భారత రత్న ఇవ్వాలని బీఆర్ఎస్ తీర్మానించిందని, దానికి అనుగుణంగా కేంద్రం దేశ అత్యున్నత పౌర పురస్కారం ఇచ్చిందని గుర్తుచేశారు. గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను బాగుచేసేందుకు పీవీ-మన్మోహన్ ద్వయం కృషి చేసిందని వెల్లడించారు. 1996లో కాంగ్రెస్ ఓటమికి ఆర్థిక సంస్కరణలూ కారణమని ఓ కమిటీ నివేదిక ఇచ్చిందని, దానిని చూసిన మన్మోహన్ సింగ్ కంటతడి పెట్టారని పేర్కొన్నారు. మన్మోహన్ భౌతికంగా లేకున్నా ఆయన చేసిన సేవలు ఎప్పటికీ ఉంటాయన్నారు. విదేశాల్లోనూ ఆయనకు ఉన్నత ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. వాటికంటే దేశమే ముఖ్యమని చాటిన గొప్ప వ్యక్తి మన్మోహన్ అని చెప్పారు. ఆయన ఎప్పుడూ పదవుల కోసం చూడలేదని, పదవులే ఆయనను వెతుక్కుంటూ వచ్చాయన్నారు. మన్మోహన్ సంతాప తీర్మానాన్ని మండలిలోనూ పెట్టి ఉంటే బాగుండేదని చెప్పారు.

## న్యూ ఇయర్ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. సిగ్నల్ జంపింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతారని చెప్పారు. మద్యం సేవించిన వారికి పబ్‌లు, బార్ల యాజమానులు ప్రైవేటు వాహనాలు, డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని పోలీసులు సూచించారు. న్యూఇయర్ వేడుకల దృష్ట్యా డిసెంబరు 31న రాత్రి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలంగాణ ఫోర్ వీలర్స్ సంఘం ప్రకటించింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. 500 కార్లు, 250 క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయని అసోసియేషన్ తెలిపింది. ప్రజలు మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని, రోడ్డు ప్రమాదాలు జరగకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ మెట్రో రైళ్లు అర్ధరాత్రి వరకు సేవలందించనున్నాయి. డిసెంబర్ 31 సెలబ్రేషన్స్ సందర్భంగా రాత్రి 12.30 వరకు నడవనున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం అర్ధరాత్రి 12.30కి చివరి రైలు స్టేషన్ నుండి బయలుదేరి 1.15 వరకు డెస్టినేషన్ స్టేషన్లో చేరుకోనున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రకటించారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా అర్ధరాత్రి వేడుకలు ఉండటంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు విస్తృతంగా జరిగే అవకాశం ఉండటంతో సేఫ్ గా ఇంటికి చేరుకునేందుకు మెట్రో ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ క్రమంలో.. ప్రయాణికులు మెట్రో రైల్‌లో సేవ్ జర్నీ చేయాలని మెట్రో ఎండీ సూచించారు. మెట్రో రైల్ సేవలను ప్రత్యేక అకేషన్ పండుగలు టైంలో అర్ధరాత్రి వరకు మెట్రో సేవలను పొడిగిస్తున్నట్టు తెలిపారు. మద్యం తాగి మెట్రోలో తోటి ప్రయాణికులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రయాణికులంతా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మెట్రో ఎండీ సూచించారు.

## మహా కుంభమేళాకు భారీ ఏర్పాట్లు

మహాకుంభ్‌నగర్ : జనవరి 13వ తేదీ నుంచి ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభ మేళా జరగనున్నది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. గంగా, యమునా, సరస్వతీ నదీ సంగమ ప్రదేశంలో జరిగే మహాకుంభ్‌కు లక్షల సంఖ్యలో జనం హాజరుకానున్నారు. పుణ్య స్నానాల కోసం వచ్చే భక్తులకు భారీ ఏర్పాట్లు చేశారు. రోడ్లు వెడల్పు చేసి, ఘాట్లను సమం చేసి, నది వద్ద టెంట్లు ఏర్పాటు చేసే అంశంలో కార్మికులు ఓ సైన్యంలా పనిచేస్తున్నారు. ప్రధాని మోదీ మన్‌కీ బాత్ ప్రోగ్రామ్‌లో దీనిపై మాట్లాడారు. ఐకమత్యానికి మహాకుంభ్ అని మోదీ ఆ ఈవెంట్‌ను వర్ణించారు. మహాకుంభ్ నుంచి తిరిగి వెళ్తూ.. ద్వేష, విభజన భావాన్ని వీడాలని సందేశం ఇచ్చారు. మహాకుంభ్ కా సందేశ్.. ఏక్ హెూ పూరా దేశ్ అని మోదీ అన్నారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే మహాకుంభ్.. వచ్చే ఏడాది జనవరి 13వ తేదీన పౌశ పున్నమి రోజున ప్రారంభంకానున్నది. ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రితో మహాకుంభ్ ముగుస్తుంది. ఆ పవిత్ర సమయంలో నదీ స్నానం చేసేందుకు దేశం నలుమూలల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు ప్రయాగ సంగమం వద్దకు చేరుకుంటారు. ఈ ఏడాది మహాకుంభ్ సమయంలో సుమారు 40 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. కోట్లాది మందికి తగిన రీతిలో ఏర్పాటు చేస్తున్నారు. సుమారు లక్షా 60 వేల టెంట్లను ఏర్పాటు చేశారు. సుమారు లక్షా 50 వేల టెయిలెట్లను నిర్మించారు. దాదాపు 15వేల మంది శానిటేసన్ వర్కర్లు పనిచేయనున్నారు. 1250 కిలోమీటర్ల దూరం పైప్‌లైన్ వేశారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, రెండు వేల సోలార్ లైట్లు, మూడు లక్షల వృక్షాలను ఏర్పాటు చేశారు. సులభ స్నానాల కోసం తొమ్మిది పేవ్మెంట్ ఘాట్లు, ఏడు రివర్‌ఫ్రంట్ రోడ్డు, 12 కిలోమీటర్ల తాత్కాలిక ఘాట్లను నిర్మిస్తున్నారు. ఏడు బస్టాండ్లను నిర్మిస్తున్నారు. ఆ ప్రాంతాన్ని సర్వాంగసుందరంగా తీర్చేందుకు స్ట్రీట్ పెయింటింగ్స్ చేస్తున్నారు. గత కొన్నేళ్ల నుంచి ప్రయాగ్‌రాజ్‌లో నదీ పరివాహక ప్రాంతం తగ్గిపోయింది. సుమారు 3200 ఎకరాల నదీ స్థలం ఆక్రమణకు గురైంది. కానీ ఆ స్థలాన్ని తిరిగి చేజిక్కించుకున్న ప్రభుత్వం దాదాపు 4 వేల హెక్టార్లలో ఏర్పాట్లు చేస్తున్నది. ఆర్థిక లావాదేవీలు స్మూత్‌గా సాగేందుకు అనేక ప్రాంతాల్లో బ్యాంకులు, ఏటీఎంలను ఏర్పాటు చేస్తున్నారు. హెల్త్‌కేర్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. వంద బెడ్లతో సెంట్రల్ ఆస్పత్రిని సెటప్ చేస్తున్నారు. రెండు 20 పడకల సబ్ సెంటర్ ఆస్పత్రులను, 25 ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. 125 అంబులెన్సులు అందుబాటో ఉంటాయి. రాయ్‌బరేలీలోని ఎయిమ్స్ వైద్యులు నిత్యం అందుబాటులో ఉంటారు. మతపరమైన అకాడాలకు కూడా ప్రత్యేక టెంట్లను కేటాయించారు.

# మన్మోహన్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి

నిరుపేదలకు న్యాయం జరిగేలా చేశారు. 2006లో అటవీ హక్కుల చట్టానికి సవరణలు చేసి ఆదివాసీలను ఆదుకున్నారు. ఐటీ రంగంలో శాసించగలుగు తున్నామంటే మన్మోహన్ విధానాలే కారణం. ఆయన తెలంగాణకు ఆత్మబంధువు. 60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన నాయకుడు. తెలంగాణ బిల్లులను 2 సభల్లో పాస్ చేయించిన సారథి. ఫైనాన్షియల్ డిస్టిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. మన్మోహన్ సింగ్ సరళీకృత ఆర్థిక విధానాలతో దేశాన్ని బలమైన శక్తిగా నిలిపారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు, సామాజిక పరిస్థితి అర్థం చేసుకుని చట్టాల ద్వారా ప్రజల్లో ధైర్యం నింపారన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చేపట్టిన ప్రతి పదవికీ వన్నె తెచ్చారని చెప్పారు. పాలనాపరమైన అంశాలను సామాన్యుడూ తెలుసుకునేలా 2005లో ఆర్టీఐ తెచ్చారని గుర్తుచేశారు. ఆయన తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం దేశ గతినే మార్చేసిందని పేర్కొన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని భట్టి విక్రమార్క చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే విప్లవాత్మక భూసేకరణ చట్టం వచ్చిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. దేశ క్షేమం దృష్ట్యా మన్మోహన్ సింగ్ న్యూక్లియర్ ఒప్పందం కుదుర్చు కున్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. రైతులకు రుణమాఫీ చేసిన తొలి ప్రధాని మన్మోహన్ సింగ్. సోనియా గాంధీ సూచనల మేరకు ఆయన గొప్ప చట్టాలు తెచ్చారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నవారు జవాబుదారీగా ఉండాలని సమాచార హక్కు చట్టం తీసుకొచ్చారు. ప్రజల సొమ్ముతో చేసిన పనుల వివరాలు తెలుసుకొనే హక్కు దీని ద్వారా లభించింది. ఆకలి చావులు ఉండకూడదని ఆహార భద్రత చట్టం తెచ్చారు' అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. దేశాభివృద్ధికి మన్మోహన్ సింగ్ అనేక గొప్ప విధానాలు తీసుకొచ్చారని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తు చేసుకున్నారు. ఆయన సాధారణ స్థాయి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగారని కొనియాడారు. మన్మోహన్‌ను ఆర్థికమంత్రిగా అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ఎంపిక చేశారని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు పని కల్పించే ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ తెచ్చారని పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్ పటిష్ఠంగా ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. సామాన్య ప్రజలకు ఆయుధమైన 'ఆర్టీఐ', ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో 'ఆధార్' తెచ్చారన్నారు. మన్మోహన్ సింగ్ హయాంలో రాష్ట్రాల్లో ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేశారని వివరించారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని శ్రీధర్‌బాబు చెప్పారు.

## మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పివి

హైదరాబాద్ : మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థ్యం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తి తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదని చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. కేంద్రంలో ఓబీసీ శాఖను ఏర్పాటు చేయాలని మన్మోహన్ సింగ్‌ను కేసీఆర్ కోరారని గుర్తుచేశారు. మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అయింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సభ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి బీఆర్ఎస్ తరఫున పూర్తిగా మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలనే ప్రతిపాదనతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నామని అన్నారు. మన్మోహన్ సింగ్ గొప్పదనాన్ని, సామర్థ్యాన్ని మొదటిసారిగా గుర్తించింది మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహా రావు అనేది నిర్వివాదాంశం. పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా ఎన్నికైన తర్వాత రాజకీయాలతో సంబంధ లేని ఒక ఆర్థిక వేత్తను ఫైనాన్స్ మినిస్టర్‌గా నియమించారు. 1991లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 'ప్రపంచం మొత్తం వినాల్సిన సమయం వచ్చింది. నా దేశం మేల్కొని ఉంది..' అంటూ ఆర్థిక వేత్తగా సంస్కరణలను ప్రవేశపెట్టే సందర్భంగా మాట్లాడారు. ఆ మాటలు.. ఆయన సిద్ధాంతం, పీవీ నరసింహారావు నాయకత్వం నేడు దేశంలో సమూల మార్పులు తీసుకొచ్చింది. కేవలం 15 రోజులు ఫారెక్స్ నిల్వలు ఉన్న నాటి రోజు నుంచి ప్రపంచమంతా ఆశ్యపడే స్థాయికి దేశాన్ని పరుగెత్తించిన ఆర్థిక సంస్కరణల శీలి డాక్టర్ మన్మోహన్ సింగ్. అనవసరపు డాంభికాలు, ఆర్భాటాలు, హడావుడి లేకుండా సింపుల్ లివింగ్.. హై థింకింగ్ అనే మాటకు పర్యాయపదంగా మన్మోహన్ సింగ్‌ను మనం చెప్పుకోవచ్చు. విశ్వాసం అనే నేటి రాజకీయాల్లో అరుదైన పదం. తనకు అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవలందించిన మహానుభావుడు. ఆర్థికమంత్రిగా, తర్వాత ప్రధానిగా పనిచేసి, ఆ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా పూర్తి స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన అభ్యుదయ వాది, నిరాడంబర మనిషి మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్న కాలంలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఏడాదిన్నరపాటు కేంద్ర మంత్రిగా పనిచేశారు. నాటి కాంగ్రెస్ పార్టీతో పొత్తుపెట్టుకుని గెలుపొందిన తర్వాత భాగస్వామ్య పక్షాలను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కేసీఆర్‌కు షిప్పింగ్ మంత్రి పదవి ఇస్తే.. డీఎంకేతో చిక్కుముడి ఏర్పడింది. దీంతో మన్మోహన్ సింగ్ వద్దకు వెళ్లి తాను వచ్చింది పదవుల కోసమో, పోర్టుఫోలియోల కోసమో కాదు.. తెలంగాణ కోసమని చెప్పిన కేసీఆర్.. ఆ మంత్రిత్వ శాఖను డీఎంకేకి ఇచ్చారు. ఈ సందర్భంగా ఏ నిబద్ధతతో వచ్చారో అది ఫలించాలని కోరుకుంటున్నానని కేసీఆర్‌తో మన్మోహన్ అన్నారు. మీరు తీసుకున్న నిర్ణయంతో గుర్తింపు వస్తుందని, కర్మయోగిగా గుర్తించబడతారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తర్వాత.. ఒక గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదు. అలాగే మన్మోహన్ సింగ్ నమ్మారు కాబట్టే.. తెలంగాణ ఉద్యమంలో ఉన్న నిబద్ధత, ఉద్యమానికి ఉన్న బలం, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తి.. అన్నీ ఆయనకు అర్థమయ్యాయి కాబట్టే అనివార్య పరిస్థితుల్లో మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పడింది. దానిని తాము మర్చిపోం అని అన్నారు. మన్మోహన్ సింగ్ నిబద్ధతను గుర్తుచేసే సందర్భంలో సరిగ్గా ప్రధానిగా వారు ఎన్నికైన తర్వాత ఆరు నెలలకు కేసీఆర్.. క్యాబినెట్ సహచరుడిగా డిసెంబర్ ముఖ్యమైన డెలిగేషన్ తీసుకొస్తున్నానని, తమకు సమయం ఇవ్వాలని కోరారు. బలహీన వర్గాలకు చెందిన నాయకులను తీసుకొస్తున్నానని, తమకు ఐదు నిమిషాలు సరిపోదని 30 నిమిషాలకు కావాలని కోరారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న నాటి ప్రధాని 45 నిమిషాలు సమయమిచ్చారు. ఆయన గొప్పతనమేంటంటే.. కేంద్రంలో ఓబీసీలకు ఒక మంత్రిత్వ శాఖ ఉండాలని ప్రధాని వద్దకు 2004, డిసెంబర్ 18న ఒక బృందాన్ని తీసుకెళ్తే, 45 నిమిషాలు సమయమిచ్చిన మన్మోహన్ సింగ్ గంటన్నరపాటు వారితో గడిపారు. ఎన్నో అడ్డంకులు, ఎన్నో అభ్యంతరాలున్నా మన్మోహన్ సింగ్ ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడ్డారు. ఎన్నడూ కూడా, ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా సంస్కరణల బాట నుంచి వెనక్కి తగ్గలేదు. ఆయన్ని మనం సైలెంట్ ఆర్కిటెక్ట్ ఆఫ్ మోడ్రన్ ఇండియా అని పిలువవచ్చు. మన్మోహన్ కాదు ఈయన మౌన మోహన్ సింగ్ అని, మౌన ముని అని పేర్లు పెట్టారు. అయితే అవేవీ పట్టించుకోకుండా ఆయన పని ఆయన చేసుకుంటూ పోయారు. విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొచ్చారు. అవమానం చేస్తే ఆకాశం స్థాయి తగ్గదు. ఎన్ని నిందలు వేసిన మహోన్నతులు వణకరు, బెనకరు. అలాంటి స్థితప్రజ్ఞతను మనం మన్మోహన్ సింగ్‌లో చూశాం అన్నారు. మన్మోహన్ సింగ్ గురించి మాట్లాడుకునేటప్పుడు మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు గురించి కూడా గుర్తుచేసుకోవాలి. కేసీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీకి వెళ్లి మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పించాం. అంత్యక్రియల్లో పాల్గొన్నాం. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించాం. అక్కడికి వెళ్లినప్పుడు మన్మోహన్ సింగ్‌కు జరిగిన గౌరవ ప్రదమైన వీడ్కోలు మన పీవీకి జరుగలేదనే బాధ అనిపించింది. మనవాడైన పీవీ నరసింహా రావుకు కూడా ఢిల్లీలో స్మారకం ఏర్పాటు చేయాలని తెలంగాణ శాసన సభ తీర్మానం చేయాలని, తెలంగాణ బిడ్డకు సముచిత గౌరవం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలనే ప్రతిపాదన సభ నుంచి వెళ్తే బాగుంటుంది. ఢిల్లీలో అందరు ప్రధానులకు స్మారకం ఉంది. మన పీవీ నరసింహా రావుకు లేదు. అది మనకు అవమానం, తీరని లోటు. ఈ తీర్మానంతోపాటు దానిని కూడా జతపరిచి పంపించనట్లయితే మన గౌరవం కూడా పెరుగుతుంది. సీఎం ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానానికి సంపూర్ణ తెలుపుతున్నాం. ఆ కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతిని తెలుపుతున్నాం' అని కేటీఆర్ అన్నారు.

## మదర్ డెయిరీకి శరాఘాతం

జనవరి 1 నుండి విజయ నెయ్యిని అన్ని ఆలయాలు వినియోగించ నున్నాయి. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రముఖ




పాల ఉత్పత్తుల సంస్థ మదర్ డైయిరీకి ఏటా కోట్ల రూపాయల్లో ఆదాయం కోల్పోనుంది. మదర్ డైయిరీకి ప్రధాన ఆదాయ వనరుగా యాదగిరిగుట్ట దేవస్థానానికి నెయ్యి విక్రయానికి బ్రేక్ పడుతోంది. మదర్ డైయిరీకి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంతో నాలుగు దశాబ్దాల అనుబంధం ఉంది. ఇప్పటికే నష్టాల ఊబిలో కూరుకుపోయిన మదర్ డైయిరీకి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం శరాఘాతంగా మారనుంది. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి దివ్యక్షేత్రం తెలంగాణ తిరుపతిగా విరాజిల్లుతోంది. ఆలయ పునర్నిర్మాణం తర్వాత స్వామివారి ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువైంది. స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు వస్తున్నారు. సాధారణ రోజుల్లో స్వామివారిని 30 వేల మంది భక్తులు దర్శించు కుంటున్నారు. శని ఆదివారాల్లో 50వేల మంది భక్తుల స్వామి వారిని దర్శించు కుంటున్నారు. తిరుపతి లడ్డు తర్వాత రుచి శుచిలో యాదగిరిగుట్ట స్వామి లడ్డును భక్తులు అమితంగా ఇష్టపడతారు. స్వామివారిని దర్శించుకున్న ప్రతి భక్తుడు మహా ప్రసాదంగా భావించే యాదాద్రి లడ్డును కొనుగోలు చేస్తున్నారు. యాదగిరిగుట్ట ఆలయంలో ప్రతిరోజు 22వేల లడ్డూలను తయారు చేస్తున్నారు. ఈ లడ్డు తయారీకి ప్రభుత్వ రంగ సంస్థ మదర్ డైయిరీ నెయ్యిని వినియోగిస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వివాదం తీవ్ర దుమారం రేపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ సర్కార్ అప్రమత్తమై రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో విజయ డైయిరీ నెయ్యిని కొనుగోలు చేయాలని ఆదేశించింది. దీంతో యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి జనవరి 1నుంచి విజయ డెయిరీ నెయ్యి సరఫరా కానుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మదర్ డైయిరీ ఏటా కోట్ల రూపాయల్లో ఆదాయం కోల్పోనుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని యాదగిరిగుట్ట, చెర్వుగట్టుతో పాటు రాష్ట్రంలోని కీసర, వేములకొండ తదితర ఆలయాలకు కొన్నేళ్లుగా మదర్ డెయిరీ నెయ్యి సరఫరా చేస్తోంది. తద్వారా మదర్ డెయిరీకి ఏటా రూ.36 కోట్ల వరకు ఆదాయం సమకూరుతోంది. ఇందులో ఒక్క యాదగిరిగుట్ట దేవస్థానం నెలకు 30 టన్నుల నెయ్యిని మదర్ డెయిరీ నుంచి కొనుగోలు చేస్తున్నారు. 35 ఏళ్లుగా మదర్ డైరీ నెయ్యిని వినియోగిస్తున్నామని, ఇందుకు గాను దేవస్థానం ఏటా రూ.18 కోట్ల వరకు చెల్లిస్తున్నామని ఆలయ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి ఒకటో తేదీ నుండి విజయ డైయిరీ నెయ్యిని వినియోగిస్తామని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే నష్టాల్లో ఉన్న మదర్ డైయిరీ.. ప్రభుత్వ నిర్ణయంతో మరింత చతికిలపడే పరిస్థితి నెలకొంది. ఉమ్మడి నల్లగొండ- రంగారెడ్డి జిల్లాల పరిధిలో విస్తరించి ఉన్న నార్ముల్ మదర్ డైయిరీలో అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన రైతులే ఉన్నారు. జిల్లాలో 24 చిల్లింగ్ సెంటర్లు ఉండగా, 435 సొసైటీల ద్వారా సుమారు 45 వేల మంది రైతులు రోజూ సగటున లక్ష లీటర్ల పాలు పోస్తున్నారు. మదర్ డైయిరీకి వేల లీటర్ల పాలు పోసి ఉపాధి పొందుతున్నారు. జిల్లాలో వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమ గడిచిన 40 ఏళ్లుగా కొనసాగుతోంది. ప్రైవేట్ డైయిరీలు పుట్టగొడుగుల్లా పుట్టుకువచ్చినా రైతులు మదర్ డైయిరీని కాపాడుకుంటూ వస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంలో యాదగిరిగుట్ట, చెరువు గుట్టు దేవాలయాలను మినహాయించాలని రైతులు కోరుతున్నారు. యాదగిరిగుట్ట దేవస్థానానికి ప్రతి నెలా 30 టన్నుల నెయ్యి మదర్ డైయిరీ సరఫరా చేస్తుంది. ఇది డెయిరీకి అతిపెద్ద ఆదాయ వనరుగా ఉంది. లడ్డూ ప్రసాద తయారీలో వినియోగిస్తున్న మదర్ డైయిరీ నెయ్యి స్వచ్ఛమైనదేనని, ఎలాంటి కల్తీ లేదని స్టేట్ ఫుడ్ లేబొరేటరీ రిపోర్ట్ ఇచ్చింది. కాగా యాదగిరిగుట్టకు గత 40 ఏళ్లుగా మదర్ డెయిరీనే నెయ్యి సరఫరా చేస్తోంది. ఈ డెయిరీ కాంట్రాక్ట్ మార్చి 2025 వరకు ఉంది. ఈ నేపథ్యంలో గుట్టకు మదర్ డెయిరీ నెయ్యినే సరఫరా చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. మదర్ డైయిరీలో యాదాద్రి జిల్లా రైతులే అత్యధికంగా ఉన్నారని, రైతుల ప్రయోజనం కాపాడేందుకు తాము ప్రయత్నిస్తున్నామని నేతలు చెబుతున్నారు. ప్రభుత్వ నిర్ణయం నుంచి యాదగిరిగుట్టను మినహాయించేలా ప్రయత్నిస్తామని నేతలు చెబుతున్నారు.

## హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం

మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతూ ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచం మొత్తం మెచ్చిన ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఉన్నత స్థానాల్లో ఉన్నప్పటికీ.. ఆయన ఎప్పుడు నిరాడంబరంగా జీవించేవారని.. పార్లమెంట్‌కు కూడా మన్మోహన్ సింగ్ లంచ్ బాక్స్ తెచ్చుకునేవారని చెప్పారు. దేశంలో నోట్లు రద్దు చేస్తే భారత ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోందని మన్మోహన్ సింగ్ ఎప్పుడు చెప్పేవారని.. కేంద్ర ప్రభుత్వం 2016లో నోట్లు రద్దు చేసిన తర్వాత మన్మోహన్ సింగ్ చెప్పిందే నిజమైందని.. దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందన్నారు. రెండేళ్ల కిందట 92 ఏళ్ల వయసులోనూ మన్మోహన్ సింగ్ ధర్నా చేశారని .. అప్పుడు తనకు ఆయనను కలిసే అవకాశం వచ్చిందని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి యాది చేసుకున్నారు. మన్మో హన్ సింగ్ ఆర్బీఐలో అనేక మార్పులు తీసుకొచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అసెంబ్లీలో మన్మోహన్ మృతిపై సంతాప తీర్మానం సందర్భంగా మాట్లాడిన ఆయన... కరీంనగర్ ముద్దుబిడ్డ పీవీ ఆధ్వర్యంలో మన్మోహన్ ఆర్థిక మంత్రి అయ్యారని చెప్పారు. మన్మోహన్ తో కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కిందన్నారు పొన్నం. మోడల్ స్కూల్ వ్యవస్థను మన్మోహన్ తీసుకొచ్చరని చెప్పారు. గ్లోబలైజేషన్ తోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు పొన్నం. ఆర్టీఐ చట్టంతో పారదర్శకతకు పెద్దపీట దక్కిందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మన్మోహన్ సింగ్ 90 ఏళ్ల వయసులో వీల్ ఛైర్ లో వచ్చి రాజ్యసభలో ఓటు వేశారని గుర్తు చేశారు. పొన్నం. దేశంలో 72 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశారని తెలిపారు. మన్మోహన్ సింగ్ హైదరాబాద్ కు ఓఆర్ఆర్, మెట్రో రైల్ ప్రాజెక్టులు ఇచ్చారని గుర్తు చేశారు పొన్నం. మన్మోహన్ మృతిపై ప్రపంచ దేశాలు స్పందించాయని.. మన్మోహన్ సహకారంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందన్నారు.

## రేవంత్ ఎందులో గొప్పో పవన్‌కే తెలియాలి

అల్లు అర్జున్‌కు రేవంత్‌కు ఎక్కడో చెడిందని ఆరోపించారు. ఒక వ్యక్తి గురించి ఇంతగా అసెంబ్లీలో మాట్లాడాల్సిన అవసరం ఏంటని బండి సంజయ్ నిలదీశారు. కాంగ్రెస్‌లో అంతర్యుద్ధం జరుగుతోందని బండి సంజయ్ విమర్శించారు. మీషన్ల విషయంలో మంత్రుల మధ్య సఖ్యత లేదని అన్నారు. కాంగ్రెస్‌లో ఏమైనా జరగొచ్చు.. వాళ్లలో వాళ్లు ఏమైనా చేసుకోవచ్చని షాకింగ్ కామెంట్స్ చేశారు. 14 శాతం కమీషన్ మీదే ప్రభుత్వం బతుకుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ముగ్గురు మంత్రుల బండారం బయట పెడతానని హెచ్చరించారు. బ్రోకర్లను పెట్టుకుని బిల్లులు మంజూరు చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మంత్రులందరికీ సీఎం కావాలని ఉందని అన్నారు. ఢిల్లీకి డబ్బులు పంపడం వల్లే.. సీఎం పదవి నిలబడుతోందని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకుంటే మంత్రుల కుర్చీలు కూడా ఉండవని బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

## హైదరాబాద్‌లో సత్య నాదెళ్ల

కీలక పాత్ర పోషించాలని సీఎం కోరారు. ఓపెన్ ఏఐ నుంచి ఉచిత క్రెడిట్ ఇవ్వాలని మైక్రోసాఫ్ట్ సీఈవోకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నాలుగు డేటా సెంటర్లు, హైదరాబాద్ కేంద్రంగా విస్తరణ తదితర అంశాలపై సీఎం చర్చించారు. ఐటి సెక్రటరీ జయేష్ రంజన్ కూడా వీరివెంట సీఈవో సత్యనాదెళ్లను కలిశారు. సత్య నాదెళ్ల వ్యక్తిగత పర్యటన కోసం ఇండియాకు వచ్చారు. ఆయన స్వస్థలం హైదరాబాద్. బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో ఉన్న సత్య నాదెళ్ల ఉన్నారు. ఆయనను అధికారికంగా కాకుండా మర్యాదపూర్వకంగా ప్రభుత్వ పెద్దలు కలిసినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ రంగ అభివృద్ధి కోసం సత్యనాదెళ్ల సూచనలు, సలహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగినట్లుగా తెలుస్తోంది. సత్య నాదెళ్ల హైదరాబాద్‌లో చదువుకుని ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లారు. ఆయన తండ్రి యుగంధర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి. ఆయన కొంత కాలం క్రితం చనిపోయారు. లో ప్రొఫైల్ ఇష్టపడే సత్య నాదెళ్ల ఎక్కువ హంగామా చేయరు. హైదరాబాద్ వచ్చిన విషయం తెలియడంతో ప్రభుత్వ పెద్దలు ఆయనను కలవాలని ఆసక్తి చూపించడంతో అంగీకరించినట్లుగా తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్ సీఈవోగా అధికారికంగా పర్యటనలకు గతంలో వచ్చారు. అప్పుడు నేరుగా మైక్రోసాఫ్ట్ ఆర్ అండ్ డీకి వెళ్లి ఉద్యోగులతో సమావేశాలు నిర్వహించేవారు. హైదరాబాద్ మైక్రోసాఫ్ట్ .. అమెరికా తర్వాత అతి పెద్ద క్యాంపస్‌ను నిర్మిస్తోంది, డేటా, క్లౌడ్ రంగాల్లో పెట్టుబడులు పెడుతోంది. సత్య నాదెళ్లతో జరిగి సమావేశానికి పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా వెళ్లారు. అలాగే బీఆర్ఎస్ హయాం నుంచి తెలంగాణలో పెట్టుబడులు, ఇతర అంశాల్లో కీలకంగా వ్యవహరించి సీనియర్ అధికారి జయేష్ రంజన్ కూడా వెళ్లారు. చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి వెళ్లారు. సాఫ్ట్ వేర్ రంగంలో తెలంగాణలో తాము చేపట్టబోయే ప్రాజెక్టులు, ఏఐ సిటీ నిర్మాణం, ఫోర్త్ సిటీ వంటి వాటిపై ముఖ్యమంత్రి సత్యనాదెళ్లకు వివరించినట్లుగా తెలుస్తోంది. వాటిని సక్సెస్ ఫుల్ చేయడంలో నాదెళ్ల సలహాలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు.

## రైతులతో చర్చలకు సిద్ధమైన కేంద్రం

బంద్‌తో వందేభారత్ సహా 150 రైళ్లు రద్దయ్యాయి. 200కి పైగా ప్రదేశాలలో చక్కాజామ్‌ల కారణంగా బస్సులు నిలిచిపోయాయి. విద్యా సంస్థలు, వాణిజ్య సముదాయాలు మూతపడ్డాయి. ఎంఎస్‌పి సహా రుణమాఫీ, విద్యుత్ చార్జీలు, రైతులకు, రైతు కూలీలకు పింఛన్ల వంటి 13 డిమాండ్లను పరిష్కరించాలంటూ రైతు నేత దల్లేవాలే గత 35 రోజులుగా నిరాహార దీక్ష చేపడుతున్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు తోడ్పాటు

## - ఆర్చరీ క్రీడాకారుడికి కాంపౌండ్‌బో అందజేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో క్రీడలకు సంబంధించి ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన తోడ్పాటు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో ప్రతిభా వంతుడైన ఆర్చరీ క్రీడాకారుడు ధీరజ్ రావు కు కాంపౌండ్ బో పంపిణీ చేశారు. రామగుండం నగరానికి చెందిన ధీరజ్ రావు జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలలో మంచి ప్రతిభ కనబర్చిన నేపథ్యంలో ఆర్చరీ తనకు కాంపౌండ్ బో కావాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది.విద్యార్థి దరఖాస్తు పరిశీలించిన జిల్లా కలెక్టర్ 4 లక్షల 43 వేల 300 రూపాయలను మంజూరు చేస్తూ విద్యార్థినికి అవసరమైన కాంపౌండ్ బో కొనుగోలు చేసి



నేడు పంపిణీ చేశారు. విద్యార్థిని భవిష్యత్తులో ఆర్చరీ లో గొప్ప క్రీడాకారిణీగా ఎదగాలని, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు తోడ్పాటు జిల్లా యంత్రాంగం తరఫున అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి కొమ్ము రోజు శ్రీనివాస్, పేట సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి సురేందర్, డి రమేష్ ,ధీరజ్ రావు తల్లిదండ్రులు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

## - అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన టి రమాదేవి జూలపల్లి మండలం వడ్కాపురం గ్రామంలోని తమ తండ్రి గారి భూములు కబ్జాకు గురయ్యాయని, వీటి విషయమై మండల ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న పాస్ పుస్తకం రాలేదని, తమ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జూలపల్లి తాసిల్దార్ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మంథని మండలం అడవి నాగ పల్లి గ్రామానికి చెందిన తోటపల్లి గుట్టయ్య తన తండ్రి పంట పొలాల కాసరి ఉద్యోగం వారసత్వంగా తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ అర్హతలను పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రామగిరి మండలం జల్లారం గ్రామానికి చెందిన లివ్ ఫర్ క్రైస్ట్ అనే సంస్థ



ఎన్.జి.ఓ భవన నిర్మాణానికి ఐదు గుంటల స్థలం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సూపరింటెండెంట్ ఈ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా కాషాయకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం

## - ఘనంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలు కలిగిన జెండాను జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్ జిల్లాల ప్రశాంత్ లు మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 1970లో కేరళలోని త్రివేండ్రంలో అధ్యయనం పోరాటం అనే నినాదంతో స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే లక్ష్యాలతో ఆరోజు ఏర్పడినటువంటి విద్యార్థి సంఘం గత 55 ఏళ్లుగా విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అలుపెరుగని పోరాటాలను చేపట్టిందని అన్నారు. విద్యార్థి సమస్యల పరిష్కారంలో క్రియాశీలక పాత్రను పోషిస్తూ దేశవ్యాప్తంగా అతిపెద్ద విద్యార్థి సంఘంగా రూపు దాల్చుకుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యా కాషాయీకరణకు ఏర్పాటు



సుగమయం చేసుకుంటూ విద్యార్థులకు నూతన విద్యా విధానం తీసుకువచ్చి న్నప్పటి నుంచే మతోన్మాదాన్ని పెంచి పోషించి ప్రేరేపించి పేద విద్యార్థులకు చదువును దూరం చేస్తున్నారని అన్నారు వాటికి అనుగుణంగానే నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వత్తాసు పలుకుతుందని మండిపడ్డారు. ఇప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని ఈ రాష్ట్రంలో కేటాయించకుండా విద్యావ్యవస్థను సర్వనాశనం చేస్తున్నాయని అన్నారు. విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం వల్ల విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలు ఎక్కడికక్కడే పేరుకుపోయి ఉన్నాయని, ఆ సమస్యల పరిష్కారం కోసం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు . లేనిపక్షంలో భవిష్యత్తు విద్యార్థిలోకాన్ని ఒకటి చేసుకుని ఉద్యమాలకు నాంది పలుకుతామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్నకొండ ఆదిత్య ఈదునూరి రాజు వినయ్ సందీప్ గణేష్ నవీన్ కార్తీక్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత ప్రధానోపాధ్యాయుడు రాములు పై దాడిని ఖండించాలి

## - సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భక్తి ముసుగులో దళిత ప్రధానోపాధ్యాయుడైన రాములపై దాడి చేసి, అగౌరపరిచిన దుండగులను శిక్షించాలని మతోన్మాద దిష్టిబొమ్మను సోమవారం పెద్దపల్లి జెండా చౌరస్తా వద్ద సిఐటియు ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామ ప్రధానోపాధ్యాయుడు తన విధి నిర్వహణలో తన విద్యార్థిని నిలబెట్టి ప్రశ్నలు అడుగుతున్న సందర్భంలో అది వీడియో తీసి ఆ బాలుడు అయ్యప్ప స్వామి మాలలో ఉన్నాడు, అయ్యప్ప మాల వేసుకున్న బాలుడిని నిలబెట్టి అవగౌరవపరిచారని తప్పుడు ప్రచారం చేసి కొంతమంది మతోన్మాద అల్లరి మూకలను సమీకరించి దళిత ప్రధానోపాధ్యాయుడైన రాములు గారిపై దాడి చేయడమే కాకుండా తనతో విద్యార్థి కాళ్లు మొక్కించారని, గురువు శిష్యుని కాళ్లు మొక్కే పద్ధతిని హిందూమతం అంగీకరిస్తుందా అని




ప్రశ్నించారు, అదేవిధంగా అక్కడికి వచ్చిన అయ్యప్ప మాల లో ఉన్న స్వాములు అందరి కాళ్ళను కూడా ప్రధానోపాధ్యాయుడితో మొక్కించారు, ఈ రకమైనటువంటి చర్యలను సిఐటియు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ విధి నిర్వహణలో కూడా బాధ్యతగా పనిచేయడానికి అభద్ర భావాన్ని కల్పించే ఇట్లాంటి దుశ్చర్యలను ప్రజాస్వామిక వాదులు అందరూ ఖండించాలని ఆన్నారు. దళిత ప్రధానోపాధ్యాయుడు రాములు పై దాడి చేసి అగౌరవపరిచిన దుండగులను శిక్షించాలని, వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మోదుంపల్లి శ్రావణ్, సిఐటియు జిల్లా నాయకులు సావణపెల్లి వెంకటస్వామి, సాతూరి రాజు,నవీన్,రామ్ చందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ ద్వారా నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలి

## - సివిల్ సప్లై అధికారులు నిర్లక్ష్యం వీడాలి

## - ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఆహార భద్రత కార్డుదారులకు రేషన్ ద్వారా ఇస్తున్న బియ్యం సరియైన నాణ్యత కలిగి ఉండడం లేదని నూకలుగా డస్ట్ తో కూడిన బియ్యం రావడం జరుగుతుందని కనుక నాణ్యమైన బియ్యాన్ని ప్రజలకు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య నగర అధ్యక్ష కార్యదర్శులు సాదుల శివ ఆసాల నవీన్ డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఆహార భద్రత కార్డుదారులకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి ఇచ్చేదే దొడ్డు బియ్యం అంటే దానిలో కూడా నాణ్యత పై దృష్టి పెట్టకపోవడం సివిల్ సప్లై ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా సివిల్ సప్లై అధికారులు ప్రత్యేక నిఘ పెట్టడంతో పాటు బియ్యాన్ని సరఫరా చేసేముందు పరిశీలన చేసి సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రేషన్ షాపులకు సరఫరా అయిన బియ్యం ప్రజలు తినలేని పరిస్థితుల్లో ఉన్నాయని పేద ప్రజలంటే అధికారులకు ఇంత చులకనా అని ప్రశ్నించారు.జిల్లాలో అనేకమంది పేద రైతు కూలీలు మధ్యతరగతి కుటుంబాలు అనేకమంది రేషన్ పై ఆధారపడి వాళ్ళ జీవనాన్ని కొనసాగిస్తారని పేదల తిండికి సంబంధించిన విషయంలో సివిల్ సప్లై అధికారులు ఇంతటి నిర్లక్ష్యాన్ని వహించడం సహించరాని విషయమని మరోసారి ఇలా జరిగితే సివిల్ సప్లై కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

# వాచస్పతి విద్యార్థులకు వ్యవసాయంపై క్షేత్రస్థాయిలో అవగాహన





**మానకొండూర్(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని జాలగుట్ట వద్ద పంటపొలాల్లో కరీంనగర్లోని భగత్ నగర్ లోగల వాచస్పతి పాఠశాలల విద్యార్థులకు వ్యవసాయంపై యాజమాన్యం సోమవారం అవగాహన కల్పించారు. విత్తనాలు చల్లి వరి నాటు నుండి పంట చేతికి వచ్చేవరకు రైతు పడే కష్టాన్ని నాట్లు వేస్తున్న కూలీల ద్వారా విద్యార్థులు తెలుసుకున్నారు. పాఠశాల చైర్మన్ ఇంతియాజ్ మాట్లాడుతూ.. విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా విద్యార్థి దశ నుండే చదువుతో పాటు వ్యవసాయంపై కూడా అవగాహన కలిగి ఉండేందుకు 4 - 8 తరగతి విద్యార్థులకు తినే అన్నం ఎలా వస్తుందో పంటలు ఎలా పండుతాయో, పంటలు పండించేందుకు రైతులు పడే శ్రమ ఔన్నత్యాన్ని క్షేత్ర స్థాయిలో విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పొలంలో నాట్లు కూడా వేశారు. కార్యక్రమంలో వాచస్పతి పాఠశాల చైర్మన్ ఇంతియాజ్, ఉపాధ్యాయురాలు తాకీ, సరిత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ మండలంలో కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకలు



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని నేదునూరు, రేణికుంట, నుస్తులాపూర్, మహాత్మనగర్ గ్రామాలతోపాటు ఎల్ఎండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రెడ్డి గాని రాజు జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డిగాని రాజు కేక్ కట్ చేయగా నాయకులు అభిమానులు శాలువాతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,సముద్రాల లక్ష్మణ్,కుంట రాజేందర్ రెడ్డి,పోలు రాము, రమేష్, పొన్నాల చిరంజీవి, బోయిని కృష్ణ బాబు, సమద్, చంద్రమౌళి, అనిల్, దుర్గ ప్రసాద్, ఎలుక శ్రీధర్, నీలం జగపతి రెడ్డి, బొంతపల్లి అనిల్, కాల్వ కుమార్ రేగటి దేవేందర్, రెడ్డి గారి స్వామి ,అశోక్, కోటి, సదానందం నాగరాజు, రెడ్డి గాని మొగిలి, అరుణ్ సాయి, నేదునూరి తిరుపతి, అశోక్, దినేష్, కవంపల్లి రాజ్ కుమార్, ఉదయ్ కుమార్, కిరణ్ కుమార్,వేణు, మారుతి, జగదీష్, భోయిని ప్రశాంత్,ఎలగందుల సంపత్ పాల్గొన్నారు

## సంపాదకీయం

# రుణాల ఎగవేతదారులపై చర్యలేవీ!

మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దేశాన్ని దాటిన పలువురు బ్యాంక్ రుణాల ఎగవేతదారులను ఇప్పటికీ పట్టుకోలేక పోయారు. విజయమ్ మాల్యా,నీరవ్ మోడీ వంటివారు విదేశాల్లో తలదాచుకుని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. రుణాలను ఎగవేసి నింపాదిగా దేశం దాటినా వారిని వెనక్కి రప్పించలేక పోయారు. అప్పులు చేసి ఎగవేసి, దేశం విడిచిన వారి బతుకులే హాయిగా ఉన్నాయి. దేశంకోసం కష్టపడి పనిచేస్తూ ఉన్న ప్రజలు మాత్రం పన్నుల ఊబిలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. పన్నులు, ధరల భారతంతో దేశం అతలాకుతలం అవుతోంది. దివంతగత ప్రధాని మన్మోహన్ పదేళ్ల కాలం నాటి పరిస్థితితులకు మోడీ పదేళ్ల పాలను తేడాను గమనిస్తే ..ధరలు, పన్నులు ఎంతగా పెరగాయో గమనించవచ్చు. ఆర్‌బిఐ అందించిన లెక్కల ప్రకారమే 2020లో 2,154 గా ఉన్న ఉద్దేశపూర్వక ఎగవేతదారులు 2024కి వచ్చేసరికి 2,664కు పెరిగిపోయారు. బ్యాంకులకు లక్షల కోట్ల రూపాయలు ఎగవేసే కార్పొరేట్ల నుంచి వాటిని రికవరీ చేయడానికి బదులు, ఈ కంపెనీలకు ప్రతి యేటా లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తోంది. అదే సమయంలో దేశానికి అన్నం పెట్టే రైతులు సంక్షోభంలో ఉన్నారు, వారి రుణాలను మాఫీ చేయమంటే కుదరదు పొమ్మంటోంది. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లకు ప్రజల సొమ్ము దోచిపెట్టడం వల్ల బ్యాంకులకు కలిగే నష్టాలను భర్తీ చేసేందుకు డిపాజిట్లపై వడ్డీ రేట్ల తగ్గింపు, మినిమమ్ బ్యాలెన్స్ లేకుంటే పెనాల్టీలు, ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చే రుణాలపై అధిక వడ్డీ వసూలు వంటి పద్ధతులు అవలంభిస్తున్నాయి. బ్యాంకులను ముంచేస్తున్న వారిపై మాత్రం ఎలాంటి క్రిమినల్ ప్రొసీజర్స్ ఉండడం లేదు. బ్యాంకులకు వీరు ఎగ్గొట్టిన మొత్తం ఈ కాలంలో లక్షా 52 వేల 860 కోట్ల రూపాయల నుంచి లక్షా 96 వేల కోట్ల 441 కోట్ల రూపాయలకు చేరింది. ఇదంతా సామాన్యులు బ్యాంకుల్లో చేసుకున్న డిపాజిట్ల సొమ్మే. ఇప్పటికీ బ్యాంకు మొత్తం డిపాజిట్లలో 75 శాతం దాకా సామాన్యుల నుంచి సేకరించినవేనని ఆర్‌బిఐ నివేదికలే చెబుతున్నాయి. సామాన్యులు దాచుకున్న సొమ్మును లూటీ చేస్తున్న ఆర్థిక నేరగాళ్లలో చాలా వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి సన్నిహితులైన వ్యక్తులు, కార్పొరేట్ సంస్థలే. ఈ రుణ ఎగవేతదారుల్లో చాలా మంది నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడినవారున్నారు. ఇటువంటి వారిని శిక్షించాల్సిన ప్రభుత్వం, ఆర్‌బిఐలే వారికి రక్షణగా ఉంటున్నాయి. సామాన్యులు, మధ్యతరగతి డిపాజిటర్లు పొదుపు చేసిన సొమ్ము ఉద్దేశపూర్వక ఎగవేతదారుల పాలవుతోంది. బ్యాంకులకు రుణబకాయిలు చెల్లించే అవకాశం ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ఎగవేసే క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లు మోడీ ఏలుబడిలో రోజురోజుకూ పెరిగిపోతున్నారు. 2023 జూన్ 3న ఆర్‌బిఐ జారీ చేసిన సర్క్యులర్‌లో ఉద్దేశపూర్వక ఎగవేతదారులు, ఆర్థిక మోసాలకు పాల్పడినవారితో రాజీ ఒప్పందాలు కుదుర్చుకోవాలని బ్యాంకులకు సూచించింది. 2016లో తీసుకొచ్చిన దివాలా కోడ్ బ్యాడ్ లోన్స్‌ను థర్డ్ పార్టీకి విక్రయించాలని బ్యాంకులను ఆదేశిస్తోంది. మాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా దాఖలు చేసిన అర్జీకి ప్రతిస్పందనగా టాప్ 100 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారుల వివరాలను ఆర్‌బిఐ వెల్లడించి చేతులు దులిపేసుకుంది. 2018లో దేశం విడిచి పారిపోయిన నీరవ్‌మోడీకి చెందిన గీతాంజలి జెమ్స్ బ్యాంకులకు రూ.8,516 కోట్లు బకాయి పడింది. ఇదే అత్యధిక మొత్తం ఎగవేతదారుగా ఉంది. ఇప్పుడే కాదు, ఇంతకుముందు కూడా అది భారీగా రుణాన్ని ఎగవేసింది. ఎన్ని సార్లు ఎగవేసినా ఏమీ కాదు అన్న వాతావరణాన్ని ప్రభుత్వమే కల్పించాక ఎగవేత దారులు పెరగకుండా ఎలా ఉంటారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మాఫీ చేసిన రుణాలు అక్షరాలా 16.11 లక్షల కోట్ల రూపాయలు. అంతకుముందు మన్మోహన్ సింగ్ ప్రభుత్వం పదేళ్లలో మాఫీ చేసినదాంతో పోల్చితే ఇది ఎనిమిది రెట్లు ఎక్కువ. వామపక్షాల ఒత్తిడి ఫలితంగా యుపిఏ-1 ప్రభుత్వం అప్పట్లో రూ. 60 వేల కోట్ల మేర వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తే ఇది దండగమారిన చర్యగా గగ్గోలు పెట్టిన 'ప్రధాన స్రవంతి మీడియా' ఈ రుణ ఎగవేతలపై ఒక్క ముక్క కూడా ప్రస్తావించడం లేదు. అమెరికా లాంటి దేశాల్లో పారుబకాయిలు ఒక శాతం కంటే తక్కువగా ఉంటే భారత్‌లో ఇది 7.85 శాతంగా ఉన్నాయి. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు ఇచ్చే మొత్తం రుణాల్లో వ్యవసాయ రంగానికి 40 శాతం ఇవ్వాలి. కానీ, 12 శాతానికి మించి ఇవ్వడం లేదు. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్ల పట్ల వున్న ప్రేమ వ్యవసాయంపై మోడీ ప్రభుత్వానికి లేదనడానికి ఇదొక నిదర్శనం. ప్రభుత్వ రంగ బ్యాంకులను ఒక వైపు ప్రైవేటీకరిస్తూ, ఇంకో వైపు ఉన్న బ్యాంకులను కూడా దివాలా తీయించే చర్యలు ప్రభుత్వం చేపడుతోంది. దీనికి వ్యతిరేకంగా బ్యాంకు సిబ్బంది పలుమార్లు సమ్మె చేసినా ప్రభుత్వం లెక్కచేయడం లేదు. ఈ స్థితిలో బ్యాంకులకు పెద్ద యెత్తున రుణాలను ఉద్దేశపూర్వకంగా ఎగవేసిన వారి నుంచి తిరిగి రాబట్టేలా చూసేందుకు బ్యాంకు ఉద్యోగులతోబాటు ప్రజలు పెద్దయెత్తున ఉద్యమించాలి. ఆర్థిక నేరగాళ్లను బోనులో నిలబెట్టాలి. అప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థపై భారం తప్పుతుంది. ఇకపోతే పన్నుల విధానం సవరించకుండా ముందుకు సాగలేం. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. రూపాయి విలువ రోజురోజుకూ దిగజారుతోంది. ఈ పరిస్థితిలో పివి అనుసరించిన మార్గం మేరకు మరో ఆర్థికవేత్త రావాల్సి ఉంది. అప్పుడే భారత్ ఆర్థికరంగం పురోగమించగలదు.

# రైతు భరోసాపై కొలిక్కిరాని కసరత్తు



**ఏడాదవుతున్నా విధివిధానాలపై అస్పష్టత**

**వరుసభేటీలు తప్ప నిర్ణయంలో ఆలస్యం**

హైదరాబాద్ : రైతుభరోసాపై ఇప్పటికీ ప్రభుత్వం వద్ద స్పష్టత కానరావడం లేదు. అసలుసిసలు రైతులకే భరోసా అని ప్రచారం చేస్తున్నా..అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వడం లేదు. ఏడాదైనా విధివిధానాలు రూపందించలేదు. భూమి ఉన్నంత మాత్రాన భరోసా ఇవ్వకుండా సన్నచిన్నకారు రైతులను గుర్తించి ఇవ్వడం ద్వారా ప్రభుత్వ ఖజానాపై భారం లేకుండా చేయాలి. సంక్రాంతి పండుగ తర్వాతే అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించగా.. దీని అమలు చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినా విధివిధానాలపై స్పష్టత లేదు.సాగుభూమికే రైతు భరోసా ఇవ్వాలనే యోచనలో ఉన్న ప్రభుత్వం ఎన్ని ఎకరాల వరకూ అమలు చేయాలనే దానిపై ఓ స్పష్టతకు ఇంకా రానట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మరోసారి భేటీ అయ్యి చర్చించనుంది. అటు.. ట్యాక్స్ పేయర్స్, ప్రభుత్వ ఉద్యోగులను రైతు భరోసాకు అనర్హులుగా ప్రకటించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. గూగుల్ డేటా, శాటిలైట్ ఆధారంగా సాగు విస్తీర్ణం లెక్కించేందుకు పలు కంపెనీల నుంచి సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. సచివాలయంలో రైతు భరోసాపై ఆదివారం సబ్ కమిటీ భేటీ అయ్యింది. కమిటీ ఛైర్మన్ భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, కమిటీ సభ్యులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. రైతు భరోసా ఇచ్చేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. రానున్న యాసంగి పంటకు రైతు భరోసా అందించేందుకు ఖరారు చేయాల్సిన విధి విధానాలపై మంత్రులు కసరత్తు చేశారు. పథకం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకూ రైతు భరోసా అందించిన తీరు.. క్యాబినెట్ సబ్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన క్రమంలో రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, అధికారులు సేకరించిన సమాచారంపై సుదీర్ఘంగా చర్చించారు. అయితే, రైతు భరోసా విధి విధానాలపై మరోసారి భేటీ కావాలని సబ్ కమిటీ నిర్ణయించింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాట ప్రకారమే ముందుకు వెళ్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. 'ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఇచ్చి తీరుతాం. రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రభుత్వం రూ.72,659 కోట్లు కేటాయించింది. రైతు రుణ మాఫీ కింద 2 నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్ల నగదును రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేలా రైతుల సంక్షేమానికి కృషి చేసేందుకు వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశాం. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రైతువేదికలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకు రావాలని నిర్ణయించారు. 110 రైతు వేదికల్లో రూ.4 కోట్లకు పైగా నిధులు వెచ్చించి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేశారు. పంటల బీమా పథకం కింద ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తుంది. ఈ ఏడాది లక్ష ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 2023 - 24 ఏడాదికి ఆయిల్ సాగు పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.80.10 కోట్లు విడుదల చేయగా.. రాష్ట్ర వాటా కలుపుకొని మొత్తంగా రూ.133.5 కోట్లు విడుదల చేశాం. రైతుల నుంచి కొనుగోలు చేసే సన్నధాన్యానికి 500 బోనస్ ప్రకటించారు. అయితే రైతులకు ఇకముందు రుణమాఫీలు లేకుండా స్పష్టమైన వ్యవసాయ విధానలతో ముందుకు సాగాల్సి ఉంది. ఇకపోతే ఖరీఫ్ రైతులకు తెలంగాణ ప్రభుత్వం చేదు వార్త వినిపించింది. ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా ఇవ్వబోమని తెలిపింది. ఈ మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. రైతు భరోసాకు బదులుగా ప్రతీ సన్న ధాన్యం పండించిన రైతుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని తుమ్మల ప్రకటించారు. పంట వేసిన రైతుకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టుగా ఆయన తెలిపారు. వ్యవసాయం చేయని వారికి రైతు భరోసా ఇవ్వబోమని తేల్చి చెప్పారు. ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా ఇవ్వలేము. మార్పులకు అనుగుణంగా రైతులను మారుస్తాం. ఆర్థిక వెసులుబాటు లేకపోయినా ముఖ్యమంత్రి రుణమాఫీ అంశాన్ని తన భుజాన వేసుకున్నారు. గతంలో వైఎస్సార్ హయాంలో 70 వేల కోట్ల రుణమాఫీ చేశారు. పంటల బీమా గతంలో లేకపోయినప్పటికీ ఇప్పుడు రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రతీ రైతు పంటకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుందని, రాష్ట్రంలో పండే అన్ని పంటలను ఎంఎస్పీ ప్రకారమే కొనుగోలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన అన్ని పంటలను కేంద్రం కూడా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అయితే వ్యవసాయ రంగం, రైతుల విషయంలో కాంగ్రెస్ చేసిన వాగ్దానాలు అమలు చేసితీరుతామన్నారు.

## జమిలి ఎన్నికల కోసం వైకాపాలో తొందర

**త్వరగా అధికారం దక్కుతుందనే ఆశ**

**కూటమి ప్రభుత్వం విఫలమైందన్న ప్రచారం**

అమరావతి : సమిలి ఎన్నికలు త్వరగా రావాలని మోడీకన్నా..జగనే ఎక్కువగా కోరుకుంటున్నారు. ఎంత త్వరరగా ఎన్నికలు వస్తే తాను అంత త్వరగా సిఎం అయిపోతానని కలలు కంటున్నారు. అందుకే విద్యుత్ ఉద్యమంతో అడుగులు వేశారు. ఈప్రభుత్వంలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని, విద్యుత్ ఛార్జీలు పెంచుతున్నారని విమర్శలకు పదును పెట్టారు. సమిలి ఎన్నికలు వస్తే కూటామి ప్రభుత్వం కూలి పోవడం ఖాయమని పార్టీ నేతలు బహిరంగంగానే ప్రకటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి కేవలం ఆరు నెలలు మాత్రమే అయ్యింది. చేసిన అప్పులను,తప్పులను వెలికి తీసే ప్రయత్నంలో గత వైకాపా అవినీతి భారీగా బయటపడుతోంది. ఈ క్రమంలో వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి సార్వత్రిక ఎన్నికల యుద్ధంలో ఘోర పరాజయం తర్వాత మరో యుద్ధానికి సిద్ధం కావాలంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మళ్లీ శాసనసభ ఎన్నికలకు నాలుగున్నరేళ్ల సమయం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సైతం దాదాపు మరో ఏడాది సమయం ఉంది. ప్రస్తుతం ఎన్నికల సమయం కాకపోయినా ప్రభుత్వంపై యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వైసిపి కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు.. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జగన్ అడుగులు వేస్తున్నారు. అదే సమయంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తి చేసుకున్న క్రమంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజల విశ్వాసం కోల్పోయిందని విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వంపై ప్రజలు సంతృప్తిగా ఉన్నట్లు చర్చ జరుగుతున్న వేళ వైసీపీ నేతలు మాత్రం ప్రభుత్వంపై విమర్శలతో ముందుకు సాగుతున్నారు. ఓ వైపు విద్యుత్ రంగం దివాళా, బియ్యం కుంభకోణం వంటివన్నీ బయటపడుతున్నాయి. ఆనాటి మంత్రుల అవనితి తన్నుకు వస్తోంది. ఈ క్రమంలో వైసీపీ సీనియర్లు ఒక్కొక్కరు వైసీపీకి గుడ్‌బై చెబుతున్నారు. వలసలను నివారించడంలో జగన్ విఫలమయ్యారనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు.. వారిని చురుకుగా ఉంచేసేదుకు జగన్ తన వంతు ప్రయత్నాలు ప్రారంభించారు. లడ్డూ వివాదంతో జగన్‌పై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిన తరవాత ఇప్పుడు విద్యుత్ కొనుగోళ్లు, బియ్యం దాటించడం వంటి కుంభకోణాలు వెన్నాడు తున్నాయి. దీని నుంచి బయటకు వచ్చేందుకు, ప్రజల దృష్టిని మరల్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు. త్రలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయి. ఈ ఎన్నికలకు కేడర్‌ను సిద్ధం చేసేందుకు జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. వరదల సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరును, సహాయక చర్యలను రాష్ట్రం మొత్తం ప్రశంసిస్తే జగన్ మాత్రం ఇప్పటికీ విమర్శిస్తూనే ఉన్నారు. అసత్య ఆరోపణలు చేయడం ద్వారా జగన్ తన ఇమేజ్‌ను మరింత దిగజార్చు కుంటున్నారు. ఆరు నెలలు కాకుండానే ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడం ద్వారా జగన్ తొందరపడుతున్నారు. ప్రభుత్వ పాలన నచ్చకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన తీర్పునిస్తారు. విపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తుందనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. అందుకేనేమో జమిలితో కూటమి మఠాష్ అన్న రీతిలో నేతలు ప్రచారం చేసుకుంటున్నారు.


## మన్మోహన్ విజినరీ లీడర్: వివేక

హైదరాబాద్ : మన్మోహన్ సింగ్ ఒక విజనరీ లీడర్ అని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. అసెంబ్లీలో మన్మోహన్ మృతిపై సంతాప తీర్మానం సందర్భంగా మాట్లాడిన వివేక్.. దేశం రూపురేఖలు మార్చడంలో మన్మోహన్ కీ రోల్ పోషించారని చెప్పారు. మన్మోహన్ కు కాకా వెంకటస్వామికి మంచి అనుభందం ఉందన్నారు. రామగుండం ఫ్యాక్టరీ రీ ఓపెన్ కావడంలో మన్మోహన్ పాత్ర ఉందన్నారు. మన్మోహన్ హయాంలో దేశ జీడీపీ గ్రోత్ 8 ఉందన్నారు ఎమ్మెల్యే వివేక్. 2008లో ప్రపంచంలోని ఆర్థిక మాంధ్యం ఎఫెక్ట్ భారత్ పై పడలేదన్నారు. మన్మోహన్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అని ఓబామా అన్నారని చెప్పారు. మన్మోహన్ హయాంలోనే యూఎస్ ట్రేడ్ పెరిగిందన్నారు వివేక్. మన్మోహన్ వల్లే ఐదు ట్రిలియన్ ఎకానమీ వైపు భారత్ పయనిస్తుందన్నారు. మన్మోహన్ సింగ్ వల్లే దేశంలో 2011 వరల్డ్ కప్ నిర్వహించారని.. క్రికెట్ మ్యాచ్ లకు రాయితీలు ఇచ్చారని వివేక్ చెప్పారు.


## ప్రజలను ఆకట్టుకునేందుకు కేజ్రీవాల్ విశ్వ ప్రయత్నాలు

**అర్చకులకు రూ. 18 వేల వేతనం ఇస్తామని ప్రకటన**

ఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికలు సమీపిస్తుండటంతో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజలను ఆకట్టుకునేందుకు కీలక హామీలు ఇస్తోంది. ఈ నేపథ్యంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సోమవారం కీలక ప్రకటన చేశారు. ఆలయాలు, గురుద్వారాల్లో పనిచేసే పూజారులు, గ్రంథీలకు కేజ్రీ వరాల జల్లు కురిపించారు. తాము అధికారంలోకి వస్తే.. వారికి నెలకు రూ.18 వేలు గౌరవ వేతనం అందజేస్తామని ప్రకటించారు. సోమవారం కేజ్రీవాల్ విలేకరులతో మాట్లాడుతూ.. 'పురోహితులు, గ్రంథీలు మన ఆచారాలను భవిష్యత్తు తరాలకు అందజేయ డంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సమాజానికి వారు నిస్వార్థంగా సేవ చేస్తున్నారు. దురదృష్టవశాత్తు వారి ఆర్థిక శ్రేయస్సును ఎవరూ పట్టించుకోవడం లేదు. మేం అధికారంలోకి వస్తే వారికి నెలకు రూ.18 వేలు గౌరవ వేతనం అందిస్తాం' అని కేజ్రీవాల్ అన్నారు. ఈ పథకానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ రేపటి నుంచే ప్రారంభం అవుతుందని కేజ్రీ వెల్లడించారు. హను మాన్ ఆలయంలో తానే స్వయంగా ఈ ప్రక్రియను ప్రారంభిస్తానని తెలిపారు. ఈ ప్రక్రియకు అడ్డుప డొద్దని ఈ సందర్భంగా బీజేపీని కేజ్రీ అభ్యర్థించారు. 'రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అడ్డంకులు సృష్టించవద్దని నేను బీజేపీని అభ్యర్థిస్తున్నాను. దీన్ని అడ్డుకోవడం పాపం చేసినట్లే అవుతుంది' అని వ్యాఖ్యానించారు.



## చతుర్విధ ఫల పురుషార్థాలు



తిరుమల : చతుర్విధ ఫల పురుషార్థాల గురించి మన సనాతన ధర్మం వివరించింది. ధర్మంగా అర్థం (ధనం) సంపాదించి, ధర్మంగానే కోరికలను తీర్చుకుంటూ మోక్షప్రాప్తి పొందమని చెప్పింది. విజయం సాధించడానికి పట్టుదల అవసరమే కాని అది మొండిపట్టుదల కాకూడదు. సాహసం అవసరమే కాని దుస్సాహసం కారాదు. ఆలోచన అవసరమే, దురాలోచనగా మారకూడదు. అవసరమైన చోట అణకువ, వినయం, విధేయత, మౌనం కూడా ఆయుధాలుగా మారాల్సి వస్తుంది. మూర్ఖుల సభలో ఒకేఒక పండితుడు న్నప్పుడు, అతడు మౌనంగా ఉండటమే సమంజసం. ఒకవేళ ఏదైనా మాట్లాడినా, మూర్ఖులు లెక్కచేయక పోగా అవమానిస్తారు, అవహేళన చేస్తారు. వర్షరుతువులో చెరువుల దగ్గర కప్పల బెకబెకలే బాగా వినిపిస్తాయి. అటువంటి సమయంలో కోకిల తన పంచమస్వరం వినిపించక మౌనంగానే ఉంటుంది. ఆ ధ్వని కాలుష్యంలో తన స్వరం వినిపించకపోవడమే మంచిదనుకుని మిన్నకుంటుంది. అంతమాత్రంచేత అది ఓడినట్లు కాదుగదా! 'అనువుగాని చోట అధికులమనరాదు' అన్న వేమన పలుకులు అక్షరసత్యాలు.

ఆధ్యాత్మికం

# రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రజలందరికీ

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిపి ఎం శ్రీనివాస్

**గోదావరిఖని క్రైమ్ ( ది క్రైమ్ న్యూస్):** ప్రజలు డిసెంబర్ 31 వేడుకలు శాంతి యుత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలి. 31వ తేది రాత్రి 10 గం నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తాము. డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి బైయిండోవర్ చేయడం జరుగుతుంది పోలీస్ కమీషనర్ ఏం శ్రీనివాస్ రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి మంచిర్యాల జిల్లాల ప్రజలు డిసెంబర్ 31 వేడుకలు ప్రజలు ప్రశాంతవంతమైన శాంతియుత వాతావరణం ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా ఇబ్బందులు కలగా కుండా ప్రమాదాలకు దూరంగా ఉంటూ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించు కోనేందుకు పలు సూచనలు చేస్తూ రామగుండం పోలీస్ కమిషనర్ ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్ టాస్క్‌ఫోర్స్ క్రైమ్ షీ టీమ్స్ మఫ్టీ టీమ్స్ స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో ప్రమాదల నివారణకు అక్రమ సిట్టింగులు ఆరుబయట మద్యం సేవించడం గుంపులు గుంపులుగా తిరుగుతూ మహిళలను వేదింపులకు గురి చేస్తూ ఇబ్బందులను పెట్టే వారిపై ఎప్పుడికప్పుడు పర్యవేక్షణతో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు. ముఖ్యంగా ఈ వేడుకలను



ప్రజలు ఆర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే సంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవడంతో పాటు వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరీటీ సిబ్బంది ఎర్పాటు చేసుకోవాల్సి వుంటుందని అన్నారు ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు ఆర్కెస్ట్రా డి.జే లు మైకులు ఉపయోగించడం బాణసంచా నిషేధం నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు.మద్యం దుకాణాలు వైన్ షాప్స్ బార్స్ రెస్టారెంట్స్ ప్రభుత్వం అనుమతించిన సమయపాలన పాటించాలి. 31వ తేది రాత్రి 10 గం నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తాము ప్రధానంగా ఈ వేడుకల వేళ యువకలు మద్యం సేవించి నిర్లక్ష్యంగా మద్యం మత్తులో వేగంగా వాహనాలు నడపడం రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే వ్యవహరిస్తే అలాంటి వారిని అదుపులోకి తీసుకుని వాహనం సీజ్ చేయడం జరిమానా లైసెన్స్ రద్దు చేయడం బైయిండోవర్ లాంటి చట్టపరమైన చర్యలు తీసుకోబడును ట్రిబుల్ రైడింగ్ రాష్ డ్రైవింగ్ రాంగ్ రూట్ డ్రైవింగ్ హెల్మెట్ లేకుండ వాహనం నడిపితే కూడా చట్ట పరమైన చర్యలు తప్పవు. ముఖ్యంగా యువత పై ఏదైనా కేసు నమోదు ఐతే భవిషత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు ఇతర దేశాలకు వెళ్ళుటకు వీసాలు లాంటివి ఇవ్వబడవు కావున యువత గమనించగలరు మద్యానికి దూరంగా ఉండాలి తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త పర్యవేక్షణ ఉండాలి అందరు బాధ్యతయుతంగా వ్యవహరించాలి వేడుకల్లో అపశృతులు జరగకుండా వాహన తనిఖీలు పెట్రోలింగ్ పికెట్స్ మఫ్టీ టీమ్స్ ముఖ్యమైన కూడలిలలో కెమరాలు ఏర్పాటు లాంటి ముందస్తు చర్యలు తీసుకుంటున్నాము. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలి. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్ గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రజలు యువత శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కుటుంబ సమేతంగా తమ ఇళ్లలో సంతోషంగా చట్టబద్ధంగా నిర్వహించుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన రామగుండం సిపి

## - పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు నమ్మకం భరోసా కల్పించాలి

## - పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ ఉండాలి: పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** వార్షిక తనీఖీల్లో భాగంగా గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఈరోజు తనీఖీ చేసారు తనీఖీ లో భాగంగా ఈరోజు గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి స్టేషన్ పరిసరాలను పరిశీలించారు అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును రికార్డ్స్ పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని, ఆన్లైన్ చేస్తున్నారా అని పోలీస్ కమిషనర్ గారు సిబ్బంది అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు నిందితుల అరెస్ట్ రౌడీ షీటర్ల వివరాలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను రోడ్డు ప్రమాదాల నివారణకు నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు లా అండ్ ఆర్డర్ సమస్యలు గురించి సమస్యత్మక గ్రామాల వివరాలు ట్రబుల్ మాంగర్స్ రౌడీ షీటర్స్ వివరాలు నమోదు అయినా కేసుల వివరాలు ఎన్ని కేసులు డిటేక్టివ్ చేశారు. పోలీస్ కమిషనర్ అని ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు వచ్చే నూతన సంవత్సరం లో నేరాల నియంత్రణ కి ప్లాన్ ఆఫ్ యాక్షన్ ముందస్తు ప్రణాళిక గురించి అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. పోలీస్ స్టేషన్ లో పని చేస్తూన్న సిబ్బంది తో మాట్లాడి ఎవరికైనా ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది ఏదైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టి కి తీసుకు రావాలి అని సూచించారు.





అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని భరోసా వారిలో కలిగించాలన్నారు . నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు ముందస్తూ సమాచార సేకరణ అవరమని, బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. వారితో అక్కడ పరిస్థితి కంట్రోల్ కానప్పుడు వెంటనే ఎస్ఐ గారికి, సిబ్బందికి సమాచారం అందించి వెంటనే పిలిపించుకోవాలన్నారు. బ్లూ క్లోట్స్ పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని గంజాయి, మత్తు పదార్థాల సరఫరా విక్రయం అక్రమ రవాణా సేవించడం వంటి వాటిపై అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖిల్లో పెద్దపల్లి డీసీపీ చేతన గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు లింగమూర్తి ఉన్నారు.

# ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు



**ఎండపల్లి, డిసెంబర్ 30(ది క్రైమ్ న్యూస్ ):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కిషన్ రావుపెట గ్రామానికి చెందిన గౌరి అంకిత్(20) అనే యువకుడు కడు దీనస్థితిలో ఉన్నాడు. 15సంవత్సరాల క్రితం తల్లిదండ్రులు మరణించారు. వారిది నిరుపేద కుటుంబం.రోజు వారి కూలి పని చేస్కుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇంతలో విధి వైపరీత్యం వల్ల గత మూడు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు కాలు విరగగా దాతల సహాయంతో ఆపరేషన్ చేయించుకున్నాడు. అతను కోలుకొని కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడగా గత 4రోజుల క్రితం ఆదే కాలు ఇన్ఫెక్షన్ అవ్వడంతో కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ హాస్పటల్ లో జాయిన్ అయ్యాడు. కానీ అక్కడి డాక్టర్ లు ఆపరేషన్ కు లక్ష యాభై వేల రూపాయలు అవుతుందని తెలిపారు. ధవాఖాన ఖర్చులకు లేక ఆర్థిక ఇబ్బందితో ట్రీట్మెంట్ చేసుకోలేక పోతున్నాడు. దాతలు ముందుకోచ్చి సహాయం చేయాలనీ వేడుకుంటున్నాడు. ఫోన్ పే గూగుల్ పే (7981319649, 9652373734) ద్వారా ఎవరైనా తనకు ఆర్థిక సహాయం అందించాలని వేడుకుంటున్నాడు.

# సింగరేణి ప్రభావి గ్రామాలకు పెద్దపీట



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 30:-** సింగరేణి సంస్థ ప్రభావిత గ్రామాలకు పెద్దపీట వేస్తుందని గ్రామాల్లో మెడికల్ క్యాంపులు రోడ్లు వీధిదీపాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని సింగరేణి అధికారులు తెలిపారు.ఆర్జీ-టు ఏరియా వకిల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడంలో బాగంగా సోమవారం రోజున పెంచికల్ పెట్ గ్రామములో అర్జి -టు ఏరియా సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు ముఖ్య అతిధిగా హాజరై వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత కాకుండా పరిసర ప్రభావిత గ్రామాల మౌలిక వసతుల కోసం సింగరేణి సంస్థ ఎప్పుడు సామాజిక భాద్యతగా ముందుంతుందని, అందులో బాగంగానే ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్ఓ టు జీఎంఏం.రాముడు అన్నారు. పెంచికల్ పెట్ గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, కొండ వెంకటేష్ పెంచికల్ పెట్ గ్రామ సర్పంచ్,డిజిఎం పర్సనల్ అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా.. మహిపాల్, పర్యావరణ అధికారి వేణు ప్యారా మెడికల్ సిబ్బంది, పెంచికల్ పెట్ గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అంటరానితనం నిర్మూలన అందరి బాధ్యత

## - కమాన్ పూర్ తహసిల్దార్ వాసంతి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 30:** అంటరానితనం నిర్మూలన అందరి బాధ్యత అని కమాన్పూర్ తహసిల్దార్ వాసంతి అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో అంటరానితనం నిర్మూలనపై గ్రామంలో సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరిని ఆలయాల్లోకి అనుమతించాలని అలాగే రెండు గ్లాసుల పద్ధతిని విడనాడాలని అన్నారు. కులం వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. దళితుల భూములు ఎవరైనా ఆక్రమిస్తే వారిపై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టడం జరుగుతుందని అన్నారు. అస్పృశ్యత నివారణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ కార్యాలయాల్లో ఉండి ప్రతి సమాచారం ప్రతి ఒక్కరికి అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాట భాస్కర్ ఏ ఎస్ ఐ ఖలీల్ ఖాన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్రవంతి, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ ,అంబేద్కర్ సంఘ నాయకులు మరియు గ్రామ ప్రజలు మండల అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు అంబటి కనకయ్య, మల్యాల తిరుపతి , కుక్క రవి ,నక్క శంకర్, మల్యాల మహేష్, మల్లారపు అరుణ్, మత్స్యగిరి రాము ,కుక్క చంద్రమౌళి, దాసరి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత




**లక్షెట్టిపేట, ( ది క్రైమ్ న్యూస్ ):** పెరుగుతున్న మార్కెట్ ధరలకనుగుణంగా తమ కూలీ రేట్లు పెంచాలని కోరుతూ సివిల్ సప్లై గోదాం హమాలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ దిలీప్ కుమార్ కు ఆ సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ....గత ఏడాదిగా హమాలీల కూలీ రేట్లు పెంచాలని దశల వారీగా రాష్ట్ర ప్రభుత్వానికి, సివిల్ సప్లై కమీషనర్ కు విన్నవించిన కూడా స్పందించడం లేదన్నారు. గత ఏడాది అక్టోబర్ లో అన్ని కార్మిక సంఘాల నేతృత్వంలో ప్రభుత్వం, కమీషనర్ తో చర్చలు జరిపి న్యాయం చేస్తామని చెప్పి ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా పలుమార్లు నిరసన చేపట్టిన కూడా పట్టించుకోవడం లేదన్నారు. వచ్చే జనవరి ఒకటి నుంచి అన్ని సంఘాల ఆధ్వర్యంలో సమ్మె చేపడుతున్నామని, ప్రభుత్వం స్పందించి హమాలీలకు కూలీ రేట్లు పెంచి న్యాయ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు తిప్పని సత్తయ్య,ప్రధాన కార్యదర్శి బైరి రాజన్న, సీ పీ ఐ నాయకులు మేదరి దేవవరం, రమణ రెడ్డి,హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరమర్శించిన కోరుకంటి చందర్

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ పరమర్శించారు. కారం వినయ్ తండ్రి కారం రాజేశ్వర్ రావు మృతి చెందగా వారి కుటుంబాన్ని పరమర్శించారు. రాజేశ్వరరావు చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. రామగుండం 1 వ డివిజన్ పాముల పేట గ్రామానికి చెందిన గన్న రమేష్ మృతి చెందగా వారి కుటుంబాన్ని పరమర్శించారు. గన్న రమేష్ చిత్రపటానికి పువ్వులతో నివాళు లర్పించి వారి కుమారులు గన్న రాకేష్, గన్న మహేష్ ను ఓదర్చారు. గోదావరిఖని మార్కండేయ కాలనీ లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అయిల్ల నాగరాజు తల్లి అనారోగ్యంతో పరమపదించగా నివాసానికి వెళ్లి వారి యొక్క కుటుంబ సభ్యులను పరనర్శించారు. స్థానిక 5 వ డివిజన్ మల్కాపూర్ లో తెలంగాణ ఉద్యమ అమరుడు కీర్తిశేషులు మామిడాల సత్యనారాయణ



తండ్రి మామిడాల కొమురయ్య అనారోగ్యముతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు ముక్క రోహన్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరమర్శించారు. కార్పొరేటర్ కృష్ణవేణి, ముదాం శ్రీనివాస్ జేవిరాజు రామగుండం బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, నాయకులుచల్ల రవీందర్ రెడ్డి, నారాయణదాసు మారుతి, చేలకలపల్లి శ్రీనివాస్ మెతుకు దేవరాజ్, నీరటి శ్రీనివాస్,పల్లికొండ నరేష్, వంశీకృష్ణ లెక్కల సరళ, జనగామ శంకర్,ఆకుల రాజారాం భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి నష్టం జరగకుండా విస్తరణ పనులు చేయాలి

## - జిల్లా కలెక్టరుకు విశ్వహిందూ పరిషత్ నేతల వినతి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాకేంద్రంలోని పురాతన శ్రీఆంజనేయస్వామి దేవాలయానికి నష్టం వాటిల్లకుండా రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఏఓకు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ పెద్దపల్లి మునిసిపల్ పరిధి పైడబాజారులో గల పురాతన కట్టడం దేవుడికి ఎదురుగా ఉన్న శ్రీఆంజనేయస్వామి వారి దేవాలయాన్ని మార్వాడి సమాజానికి చెందిన భక్తులు అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. 20దశాబ్దాల క్రితం నుండి స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తున్నారని, కోరిన కోర్కెల తీర్చే స్వామిగా భక్తులు ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. దేవాలయ అభివృద్ధిలో భాగంగా ఆలయ ప్రాకారాన్ని జైనమందిరం ఆకారంలో అత్యద్భుతంగా నిర్మిస్తున్నారన్న



ఆయన ఆలయ ప్రాకారం పెద్దపల్లి జిల్లాకే తలమానికం కానుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే, ప్రభుత్వం చేపట్టిన రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా ఈ ఆలయ నిర్మాణం కొంతమేర కొలతల పరిధిలోకి వస్తున్నదని, ఆలయ నిర్మాణానికి ఇబ్బంది కలగకుండా రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టాలని లేఖలో సత్యం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ పెద్దపల్లి జిల్లా సహసంయోజక్ జుంజుపల్లి దిలీప్, నగర సంయోజక్ బొల్లవేన మణిదీప్, నగర సహసంయోజక్ సాయి, శ్రీరామ్, వంశీ, సిద్ధు, మహేష్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి ముసుగులో గురువు పై దాడి చేసిన

# మతోన్మాదులను కఠినంగా శిక్షించాలి

## - వేల్పుల కుమారస్వామి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ లోని ప్రభుత్వ పాఠశాల దళిత ప్రధానోపాధ్యాయులు రాములు పై భక్తి ముసుగులో దాడి చేసిన మతోన్మాదులను కటినంగా శిక్షించాలని కోరుతూ సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అన్ని జిల్లా, మండల,పట్టణ కేంద్రాల్లో నిరసనలకు పిలుపునివ్వడం జరిగింది. ఇందులో భాగంగా సోమవారం రోజు గోదావరిఖని మున్సిపల్ కార్యాలయం వద్దనున్న అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ చిత్ర పటాలు, నల్లజెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ గత 3,4ం రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కు గూడ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి తాడువుతున్న అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థినిని తరగతి గదిలో నిల్చోబెట్టినారని కొంత మంది అసత్యపు పోస్టులు సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో సుమారు 50 మంది అయ్యప్ప మాలలు ధరించి మరికొందరితో కలిసి వచ్చి గురువు రాములు పై దాడి చేశారు రాములు క్షమాపణ చెప్పినప్పటికీ అంతటి ఆగకుండా




విద్యార్థి కాళ్ళు మొక్కించారు. దీంతో పాటు అక్కడున్న అయ్యప్ప మాలలు ధరించిన వారి కాళ్ళు కూడా మొక్కించడం జరిగింది. ఈ ఘటనను సీఐటీయూ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. గురువు దేవుడితో సమానం అంటారు కదా మరి ఆ దేవుడితో కాళ్ళు మొక్కించడం ఏంటని మతోన్మాదులను ప్రశ్నించారు. గతంలో కూడా నిజామాబాద్ జిల్లా వర్ని లో ఇలాంటి ఘటన జరిగిందని అక్కడకూడా విద్యార్థులకు శాస్త్రీయ భావాలు బోధిస్తున్నారు టీచర్ ను బయటికి తీసుకువచ్చి గుళ్ళోకి లాక్కెళ్లి బలవంతంగా దేవుడికి మొక్కించడం జరిగిందని అన్నారు. ఈ మధ్య కాలంలో పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా గారు అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. ఇవన్నీ చూస్తుంటే బిజెపి,ఆరెస్సెస్ మూకలు కావాలనే దళితులపై, గురువులపై ఈ రకమైన దాడులకు తెగబడుతున్నదని అన్నారు. మతోన్మాదాన్ని దేశంలో పెంచి పోషిస్తుందని అన్నారు. మతోన్మాదుల ఆటలు సాగనివ్వమని అన్నారు. గురువులకు సీఐటీయూ అండగా ఉంటుందని అన్నారు. భక్తి ముసుగులో గురువుపై దాడి చేసిన దుండగులను అరెస్టు కటినంగా శిక్షించాలని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, నాయకులు శివకుమార్, సతీష్ కుమార్, రాజయ్య, శ్రీనివాస్, సమీర్, శివ, లక్ష్మణ్, పీర్ మహ్మద్, దీప, మహేశ్వరి, సుజాత, అంజలి, వాణి, రజిత, వర లక్ష్మీ, నర్సమ్మ, సరిత, భాగ్య లక్ష్మి,రాజ్య లక్ష్మి, రమ, రాము, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

**ధర్మపురి డిసెంబర్ 30, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి పట్టణ మేరు సంఘం నూతన కార్యవర్గంను సోమవారం ఏర్పాటు చేయడం జరిగిందని సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు తెలిపిన వివరాలప్రకారం మేరు సంఘము ధర్మపురి లో నూతన కార్యవర్గఎన్నికలలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశం లో అధ్యక్షులు గా రాపర్తి మహేందర్ ని, ఉపాధ్యక్షులు గా కొత్తకొండ రాజు, రాపర్తి రాజ్ కిరణ్, ప్రధానకార్యదర్శి గా రామగిరి నరేష్, కోశాధికారి గా గట్ల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గా కర్నె అఖిల్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నకు ఎన్నికల అధికారిగా కొత్తకోండ శ్రీనివాస్, వ్యవహారించారు. ఈ సమావేశంలో రాపర్తి నర్సయ్య, రాపర్తి సత్యం, రాపర్తి వెంకటరమణ, రాపర్తి నర్సింగరావు, రాపర్తి లక్ష్మణ్, జిల్లా సంఘ సభ్యులు మంతెన శ్రీనివాస్, కర్నె సంతోష్, మరియు మాడిశెట్టి శ్రీనివాస్, కర్నె రవిచందర్, రాపర్తి రాములు, కర్నె శ్రీనివాస్, మరియు సంఘము సభ్యులు అందరు పాల్గొన్నారు.



# దళితుల పట్ల వివక్ష చూపితే కఠిన చర్యలు



**ముత్తారం.డిసెంబర్.30.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని ముత్తారం ఎంపీడీవో సురేష్ ఆధ్వర్యంలో సోమవారము నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా దళితులను అంటరానివారిగా చూస్తే చర్యలు తప్పవని, మూఢనమ్మకాలపై,ఆలయాల్లోకి నిషేధించడం,దళితులను చిన్న చూపు చూసి దూషించిన చట్టపరంగా కేసులుంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ జూనియర్ అసిస్టెంట్,గిర్దావర్ రాజబాబు,పోలీస్ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శి సంధ్య పాల్గొన్నారు.

# లింగాలను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయండి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 30:** కమాన్ పూర్ మండలంలోని నాగారం గ్రామపంచాయతీ పరిధిలోగల ఆమ్లెట్ గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని చొప్పరి శ్రీనివాస్, బుద్ధార్తి శ్రీనివాసు ఎంపీడీవో జీ లలిత కు వినతి పత్రం సమర్పించారు. నాగారం గ్రామపంచాయతీ పరిధిలో గల లింగాలలో 8 00 మంది ఓటర్లు కలరని మండలంలోని అతిపెద్ద రెవెన్యూ గ్రామమని పేర్కొన్నారు. దాదాపు 1300 జనాభా కలదని వినతిపత్రంలో తెలిపారు. కావున పరిపాలన సౌలభ్యం కోసం చిన్న గ్రామపంచాయతీ ఏర్పాట్లు భాగంగా లింగాలను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయగలరని కలెక్టర్ ను కోరుతామని పేర్కొన్నారు.

# బాధ్యులపై చర్యలు తీసుకోవాలి..



**జమ్మికుంట డిసెంబర్ 30 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మండలంలోని కోరపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో పీఎంకే



ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యుత్ మోటార్ ను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. పాఠశాలలోని విద్యార్థుల సౌకర్యార్థం మంచినీటి కోసమై పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోరుతోపాటు మోటార్ మంజూరు చేయించి స్కూల్ యాజమాన్యానికి అప్పగించడం జరిగింది. దీనిలో భాగంగా ఆదివారం గుర్తు తెలియని దుండగులు హైస్కూల్లో ఉన్న మోటార్ ను ధ్వంసం చేయడంతో పాటు సంబంధిత పైపును కట్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సమ్మయ్య పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు గండి రంజిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మోటార్ ను ధ్వంసం చేయడం మంచి పద్ధతి కాదని కొంతమంది రాత్రి వేళలో పాఠశాల ఆవరణంలో కూర్చుని అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. ఎవరైనా గాని ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మాజీ ఎంపీపీని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 30:** కమాన్ పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ కోలేటి మారుతి తల్లి కోలేటి సుశీల ఇటివల మృతి చెందగా ఆమె కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సుశీలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఏల్లె రా0మ్మూర్తి, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండే పోశం, నాగేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు, రామగిరి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మట్ట రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంను రేవన్యు డివిజన్‌గా మార్చాలి

- ఖనిలో సెంట్రల్ లైబ్రరి ఏర్పాటు చేయాలి
- గోదావరి బ్రిడ్జి పై ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి
- గోదావరిలో దూకిన చనిపోయినవి ఆత్మ హత్యలు కావు రామగుండం నగర పాలక సంస్థ హత్యలు స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** రామగుండం నియోజకవర్గ స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక సమావేశం గోలివాడ చంద్రకళ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం కు ముఖ్యతిధులు గా అధ్యక్షులు మంచికట్ల దయాకర్ మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని 50 డివిజన్ల ఎక్కడ వేసిన గోంగడి అక్కడ అన్న చందంగా వ్యవహరిస్తున్నారు తప్ప అభివృద్ధి మీద దృష్టి సారించకుండా కేవలం అవినీతి మత్తులో తులుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. కనీసం పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన డెడ్ బాడీ ఫ్రీజర్స్ కూడ మరమ్మత్తులు చేయకుండ నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. గోదావరి బ్రిడ్జి పై ఫెన్సింగ్ ఏర్పటు చేయాలనీ అనేక సంవత్సరాలు నుండి పోరాడుతున్న కనీసం పట్టింపు లేకపోవడం సిగ్గు చేటు అని ఆవేదన వ్యక్తం చేసారు. ఇంటి పన్ను కడుతున్న ప్రజలు ప్రతి ఇంటి నుండి 8 శాతం సెస్ క్రింద కడుతున్న ఇంతవరకు ఖనిలో సెంట్రల్ లైబ్రరి ఏర్పాటు చేయక పోవడం శోచనీయం అన్నారు. అదే విధంగా మద్దెల దినేష్ మాట్లాడుతూ సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు ఉన్న దస్తవేజుల కార్యాలయ్యాలు స్థానిక నిరుద్యోగులు అవకాశం కల్పించాలి కాని ఇతర ప్రాంత వలస వాదులకు



అవకాశం కల్పించద్దు అన్నారు. అదే విధంగా అర్హులైన నీరు పేదలకు నూతన రేషన్ కార్డు అందజేయాలనీ, అదే విధంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో భాగంగా కొంతమంది కొన్ని డివిజన్లలో కార్పొరేటర్లు అండదండలతో ఇండ్లు ఇప్పిస్తామని ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారని వారి పై కఠిన చర్యలు తిసుకోవాలని డిమాండ్ చేసారు. అదే విధంగా ప్రభుత్వ ఏరియా అస్పత్రిలో కనీస సౌకర్యాలు కల్పించలేని అస్పత్రి సూపరిడెంట్ ఉన్న లేకున్నా ఒకటేనని కావున కలేక్టర్ దృష్టి సారించి అస్పపత్రిలో, మెడికల్ కాళశాలలో జరుగుతున్న అవకాతవాకలలో పూర్తి బాధ్యత సూపరిడెంట్ ప్రిన్సిపాల్ లను బదిలీ చేయాలన్నారు. అదే విధంగా రామగుండం రెవిన్యూ డివిజన్ గా కలేక్టర్, మంత్రి, ఏమ్మెల్యే దృష్టి సారించి మార్చాలన్నారు. 32వ డివిజన్ కార్పొరేటర్ ఐతే శివ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంఘల ఆధ్వర్యంలో ఇక ప్రజలను చైతన్యం చేసే విధంగా ప్రజలకు రావాల్సిన ఉచితంగా పధకాలు అందె విధంగా చైతన్య పరుస్తామని పేర్కొన్నారు. సమావేశం అనంతరం ఇటీవల మద్దెల దినేష్ కి బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో దేశ రాజధాని లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు తీసుకున్న సందర్భంగా స్వచ్ఛంద సంఘాల ఐక్యత వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో నసీమ, రమేష్, సుద్దాల అనురాజ్, కొమ్మ చందు యాదవ్, షేంశర్, అరవింద్, రాజ్ కుమార్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు

- వినోదం విషాదంగా మారకుండా వేడుకలు జరుపుకోవాలి: సీఐ అల్లం నరేందర్

**లక్షెట్టిపేట, ( ది క్రైమ్ న్యూస్ ):** వినోదం విషాదంగా మారకుండా వేడుకలు జరుపుకోవాలని లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండల ప్రజలకు లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్ ఒక ప్రకటనలో సూచించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. రాత్రి తాగి బైకు నడపడం ,బైకులపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ, కేరింతలు కొడుతూ ,బైకులను స్నేక్ డ్రైవింగ్ చెస్తూ,తోటి వారికీ ఇబ్బంది కలిగిస్తూ , అశాంతి వాతావరణం కలిగించాలని చూస్తే వారిని గుర్తించి, వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాత్రి 12 గంటల తరువాత రోడ్ల పై కేకులు కట్ చేసినా, డిజే లు పెట్టి డాన్సులు చేసినా, మద్యం సీసాలతో బహిరంగంగా తాగుతూ కనిపించిన వారిపై వెంటనే చర్యతీసుకోబడునన్నారు. నూతన సంవత్సరం సందర్భంగ అతి ఉత్సాహం చూపిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తూ ప్రభుత్వ ఆస్తులను కానీ, ప్రజల ఆస్తులని కానీ, ధ్వంసం చేస్తే వారిపై కేసులు మరియు నష్టపరిహారం పై చర్యలుంటాయని హెచ్చరించారు. నూతన సంత్సర శు భాకాంక్షలు చెప్పే క్రమములో అసభ్య సందేశాలు, అసభ్య ఫోటో లు పంపించిన,అసబ్య ఆడియోలు పంపిస్తే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకొనబడును. ఈ నూతన సంత్సర వేడుకలు ప్రశాంత వాతావరణములో జరుపుకొనుటకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు లు వాహన



తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించ బడునన్నారు. ఈ నూతన సంత్సర వేడుకలలో భాగంగా తల్లి దండ్రులకు విజ్ఞప్తి ఏమనగా మీమీ పిల్లలతో యుక్తముగా కుటుంబ సమేతముగా , మీ మీ ఇళ్లలోనే వేడుక జరుపుకోవాలని, క్షణికా ఆవేశంలో తాత్కాలిగా ఆనందం కోసం చేసిన చర్యల వలన ప్రమాదము జరిగినా అది మీ కుటుంబం లో తీరని నష్టం, పిల్లల భవిష్యత్తు నాశనం కావడం జరుగుతుందని సూచించారు. హ్యాపీ న్యూ ఇయర్ పేరుతో అపరిచిత వ్యక్తులు పెట్టె లింకులను ఎట్టి పరిస్థితుల్లో ఎవరు ఓపెన్ చేయకూడదు. అలా ఓపెన్ చేస్తే మీ యొక్క ఫోన్ హాక్ అయి సైబర్ ఫ్రాడ్ జరిగే అవకాశాలు ఉన్నాయి. కావున మీ కుటుంబములో మీ పిల్లల కు మంచి భవిష్యత్తు కొసం మీ కుటుంబ అభివృద్ధి కి ఉపయోగపడేలా, కొత్త ఆలోచనలతో, మంచి నిర్ణయాలతో మీ ఇల్లు, మీ గ్రామము లలోని, పట్టణం లోని ప్రతి కుటుంబం ఈ నూతన సంత్సరములోనికి అడుగుపెట్టాలని ఆకాంక్షిస్తూ న్నామన్నారు. అనంతరం లక్షెట్టిపేట పోలీస్ సర్కిల్ పరిధిలోని లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల ప్రజలందరికీ సీఐ అల్లం నరేందర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# డ్రగ్స్ నిర్మూలనకు విద్యార్థులు, యువత సహకరించాలి

## - ఎస్సై సతీష్

**లక్షెట్టిపేట, ( ది క్రైమ్ న్యూస్ ):** డ్రగ్స్ నిర్మూలనకు విద్యార్థులు, యువత సహకరించాలని, విద్యార్థులు,యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ యొక్క బంగారు భవిష్యత్తును, లక్ష్యాలను సాధించడం కోసం కష్టపడాలని ఎస్ఐ సతీష్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి మత్తు పదార్థాలను వ్యతిరేకిద్దాం.. బంగారు భవిష్యత్తు కు బాటలు వేద్దాం..అనే నినాదంతో ఏర్పాటు చేసిన పోస్టర్ ను ఎస్ఐ ఆధ్వర్యంలో విడుదల చేశారు, ఈ సంధర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ.. యువత చేడు వ్యసనాలకు ఎల్లపుడు దూరంగా ఉండి, తమ లక్ష్యాల వేటలో ఉండాలన్నారు. కొన్ని అనుకోని సందర్భలలో మానసిక




స్థితి బాగా లేక అలవాటైన కొన్ని చెడు వ్యసనాలు మీ కుటుంభాలనే నాశనం చేసే విధంగా మారుతాయనే విషయాన్ని యువత, విద్యార్థులు గుర్తుంచుకోవాలని కోరారు. మీకు ఈ వయస్సులో అన్ని విషయాలు తెలుసుకోవాలనే ఆత్రుత ఉండటంలో తప్పు లేదు కానీ అవి మంచి విషయాల వరకే ఉండాలి, తప్ప మీ జీవితాలను,మీ లక్ష్యాలను పాడు చేసే విధంగా ఉండదని యువతకు సూచించారు. డ్రగ్స్ తీసుకున్న వారిని ప్రోత్సహించిన కఠిన మైన శిక్షలు ఉంటాయి కేస్ లలో చిక్కుకునే ప్రమాదం కూడా ఉంది. కాబట్టి దాని వల్ల మీరు ఏలాంటి ఉద్యోగాలకు కూడా అప్లై చేసుకోలేరు. కాబట్టి యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్షేమంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అబాకస్ పోటీలలో ఐపీఎస్ విద్యార్థుల ప్రతిభ




**సుల్తానాబాద్,డిసెంబర్ 30 ( ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్‌లో విశ్వం ఎడ్యూటెక్,గామా అధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అబాకస్ వేదిక్ గణిత జిల్లా స్థాయి పోటీల్లో సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతులు సాధించారు. ఇండియన్ పబ్లిక్ పాఠశాల నుండి సుమారు 18 మంది విద్యార్థులు అబాకస్ వేదిక్ గణిత పోటీలకు హాజరవ్వగా ఏం రితన్య ఐదో తరగతి విద్యార్థిని సీనియర్ కేటగిరి విభాగంలో మొదటి బహుమతి, ఏం సంచిత్ రెండవ తరగతి విద్యార్థి స్టార్ జూనియర్ కేటగిరీలో మొదటి బహుమతి, కే మాన్ వీక్ మూడవ తరగతి విద్యార్థి జూనియర్ విజువలైజేషన్ విభాగంలో మొదటి బహుమతి సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యార్థులకు బహుమతితో పాటు ప్రశంస పత్రం..మరో నలుగురు జి సంజన, టి స్మితిక, కృతిక, రితిక ప్రోత్సాహ బహుమతులు సాధించారు. అబాకస్ వేదిక్ గణిత జిల్లా స్థాయి పోటిల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబాకస్ పోటీలతో విద్యార్థుల్లో నైపుణ్యత, ఆలోచన విధానం,గణితం పై మక్కువ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లి మందలించినందుకు యువకుడు మృతి



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** మార్కండేయ కాలనీ గోదావరిఖని కి చెందిన ముక్క రోహాక్, 16 అను అబ్బాయి ఎన్ టి పి సి సచ్ దేవ్ కాలేజీ లో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు. రోహాక్ కాలేజీ కి సరిగా వెల్లక ఫ్రీ ఫైనల్ 1 ఎక్షమ్ రాయలేదు ఎప్పుడు బయట తిరుగుతూ రాతిరి ఇంటికి వచేవాడు నిన్న అలాగే ఇంటికి రాగ రోహాక్ తల్లి అతన్ని ఇలా చేస్తే నీ కెరీర్ ఏం కావాలి పద్ధతి మార్చుకోవాలని మందలించగా దాంతో రోహాక్ మనస్తాపం చెంది జీవితం పైన విరక్తి చెంది పెంట్ హౌస్ యొక్క ఇనుప రోడ్ కు చిరతో ఉరివేసుకొని చనిపోయినాడు మృతుని తల్లి రమాదేవి పిర్యాదు మేరకు రమేష్ ఎస్సై కేసు నమోది చేసి దర్యాప్తు ప్రరంబించనైనది.

## తెలంగాణ ఉద్యమనేత బొట్ల బిక్షపతికి సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంటల్ సైన్స్ అండ్ టెక్నాలజీలో జేఎన్టీయూహెచ్ డాక్టోరేట్ ప్రధానం

**కూకట్ పల్లి డిసెంబర్ 30 (ది క్రైమ్ న్యూస్):** జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజీకల్ యూనివర్సిటీలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత బొట్ల బిక్షపతికి సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంటల్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ప్రొఫెసర్ యం. సుబ్బారావు, ప్రొఫెసర్ వి. వెంకటేశ్వర రెడ్డి పర్యవేక్షణలో “ఎయిర్ పొల్యుటంట్స్ ఇంపాక్ట్ ఆన్ హెల్త్ రిస్క్ అసెస్మెంట్ ఇన్ హైదరాబాద్ స్పేషియల్ డిస్ట్రిబ్యుషన్ అండ్ స్టాటిస్టికల్ అనాలిసిస్” అనే అంశం పై చేసిన



పరిశోధన గ్రంథానికి జేయన్టీయుహెచ్ డాక్టరేట్ డిగ్రీ ని ప్రధానం చేసింది. తన పరిశోధన గ్రంథం ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా మానవాళిని వేదిస్తున్న అత్యంత ప్రమాదకరమైన గాలి కాలుష్య సమస్యలో భాగంగా హైదరాబాద్ ప్రాంత వాతావరణంలో ఉన్న ధూళీకణాల వ్యాప్తి పై పర్యావరణ సాంకేతిక పరిజ్ఞానంతో గాలి కాలుష్యం పొంచివున్న ప్రమాదాన్ని గుర్తించి తక్షణమే తీసుకోవాల్సిన నివారణ చర్యలను క్లుప్తంగా వివరించి భవిష్యత్తులో హైదరాబాద్ నగర ప్రజలు గాలి కాలుష్యానికి గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని మెరుగైన జీవితం పొందడానికి తన పరిశోధన గ్రంథం ఉపయోగపడుతుందని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర మలిదశ ఉద్యమకారులు బొట్ల బిక్షపతి డాక్టోరల్ డిగ్రీ పొందిన సందర్భంగా తమ కుటుంబ సభ్యులు, యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులు, ఆచార్యులు, అధికారులు, విద్యావేత్తలు, విద్యార్థి నాయకులు, పరిశోధన విద్యార్థులు, మిత్రులు, పలువురు ప్రముఖులు, మేధావులు విద్యార్థి ఉద్యమ నేత బొట్ల బిక్షపతి భవిష్యత్తులో విద్యావేత్తగా, రాజకీయంగా సామాజికంగా ఉన్నత స్థానాలకు ఎదిగి సమాజానికి మరిన్ని సేవలందించాలని హృదయ పూర్వకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఐకమత్యంతో ముందుకెళ్లాలి....

## - సగరుల అభివృద్ధికి కృషి చేయాలి - జిల్లా సగర సంఘం ఎన్నికలల్లో రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర

**హుజురాబాద్ డిసెంబర్ 30 (ది క్రైమ్ న్యూస్):** సగరులు ఐకమత్యంతో పని చేస్తూ వారి ఆర్థికఅభివృద్ధికి కృషి చేస్తూ ముందుకెళ్లాలని రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సోమవారం సగర సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సగరులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని, సగరుల సమస్యలపై ప్రభుత్వాలపై పోరాటం చేసేందుకు ఐకమత్యంతో ముందుకెళ్లాలని సూచించారు. ఎన్నికలు అనగానే ఎవరూ కూడా వ్యక్తిగతంగా తీసుకోకుండా సోదర భావంతో తీసుకుని ఎన్నికల అనంతరం అందరూ ఐకమత్యంగా పనిచేస్తూ సగరుల అభివృద్ధిని ఆంకాంక్షిస్తూ ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. కార్యవర్గం ఎన్నిక... హుజురాబాద్ పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షుడిగా దేవునూరి శ్రీనివాస్ సగర, ప్రధాన కార్యదర్శిగా కట్టరాజు సగర, కోశాధికారిగా కాటిపెల్లి కుమారస్వామి సగర గెలుపొందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంఘం గౌరవ అధ్యక్షుడు ముత్యాల హరికిషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర, ఉపాధ్యక్షుడు నలుబాల భిక్షపతి సగర, కార్యనిర్వాహణ కార్యదర్శి కానిగంటి శ్రీనివాస్ సగర, మహిళా విభాగం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, యువజన విభాగం అధ్యక్షుడు మర్క సురేష్, ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమళ్ళ కుమారస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు బొడిపెల్లి కొటేశ్వర్ సగర, కుర్మిండ్ల రాజు సగర, నలుబాల మధు సగర, సీనియర్ నాయకులు ఏరుకొండ ప్రసాద్ సగర, నలుబాల మురళి సగర, దేవునూరి శ్రీనివాస్ సగర్, గుంటి శ్రీనివాస్ సగర, నలుబాల వేణు సగర తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములను పరిరక్షించాలి...

## - కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్

**జమ్మికుంట డిసెంబర్ 30 (ది క్రైమ్ న్యూస్):** పట్టణంలోని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా సర్వేనెంబర్ 887, ధర్మారం శివార్ 467 సర్వే నెంబర్లో భూకబ్జాదారులకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోనీ భూకబ్జా దార్ల నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లూరి కిషోర్ ఈరోజు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ప్రభుత్వ భూములను పేదలకు పంచకుండా రెవెన్యూ అధికారులు లంచాలు తీసుకుంటూ మధ్యవర్తుల ద్వారా ప్రభుత్వ భూమి నీ 50 వేల నుండి లక్ష రూపాయల వరకు తీసుకుంటూ దొంగ పట్టాలు సృష్టిస్తూ వాటి ద్వారా నిర్మాణ పనులు చేపడుతున్నారని పట్టణంలో ఇళ్ల స్థలాలు కావాలని 5000 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలు ఇళ్ల స్థలాల కోసం జమ్మికుంట తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించకుండా వచ్చినటువంటి పట్టాలని మారుస్తూ రెవెన్యూ అధికారుల ద్వారా అసలైన నిరుపేదలను కాకుండా వేరే వ్యక్తులకు ఇస్తున్నారని పేర్కొన్నారు ధర్మారం శివారు. 467 సర్వే నెంబర్లో తప్పుడు డాక్యుమెంట్స్ తయారుచేసి ప్రైవేట్ సర్వే నెంబర్లలో ప్రభుత్వం భూముల ను పట్టా ఎక్కించి అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ భూములను పరిరక్షించి నిరుపేదలకు ఇవ్వాలని లేనియెడల కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు తెలిపారు.



# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి

## - ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**కరీంనగర్ టౌన్, డిసెంబర్30(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన క్రమబద్ధీకరణ హామీని నిలబెట్టుకోవాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు రెగ్యులరైజేషన్ చేయాలని 22 రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు తన సంపూర్ణ మద్దతును ప్రకటించిన ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు.సంరక్షణ చట్టం కొరకు 2018 లోనే కేంద్రంతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి సంరక్షణ చట్టానికి ప్రయివేట్ బిల్ పెట్టించమని ఈ బిల్లుకు సపోర్ట్ చేసేవారు లేక అడుగున పడి పోయింది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యా సుంకం పేరుతో లక్షల కోట్లు కూడా పెట్టి విద్య వ్యవస్థకు ఖర్చు పెట్టకుండా దానిని వేరే పద్దు కు మారుస్తున్నారని, పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల కాక చాలా కళాశాలలు మూతపడ్డాయని ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానని, 22 సంవత్సరాలుగా ప్రజాసేవ ప్రజా సమస్యల కొరకు పనిచేస్తున్నానని అన్నారు. పట్టభద్రుల తరఫున ప్రశ్నించే గొంతుకనవుతానని ప్రభుత్వానికి పట్టభద్రులకు మధ్య వారధిగా ఉండి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రైవేట్ పాఠశాలల ద్వారా ఎంతోమంది ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న వారికి సంరక్షణ చట్టం లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ఉమ్మడి కరీంనగర్,



ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ 272 మండలాలను తిరిగి అక్కడి సమస్యలను తెలుసుకున్నానని, ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఇన్సూరెన్స్ మరి హెల్త్ కార్డులాకై కృషి చేస్తానని అన్నారు. పట్టభద్రుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నానని ఎమ్మెల్సీగా కాదు మీకు సేవ చేసే సేవకుడిగా వస్తున్నాను అని అన్నారు. పట్టభద్రుల సేవే మార్గం అభివృద్ధి దేంగా వస్తున్నానని, కనీస వేతన చట్టం అమలకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ట్రస్మా గౌరవ అధ్యక్షులు సుభాష్, సీనియర్ కరస్పాండెంట్ మిద్దెల యాదగిరి,



కామారెడ్డిలో జరుగుతున్న సమగ్ర శిక్ష అభియాన్ నిరవధిక సమ్మెలో ట్రస్మా స్టేట్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, శరత్ చంద్ర కామారెడ్డి జిల్లా ప్రెసిడెంట్, ఉప్పునూతల నాగరాజు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, నిస్సి కోశాధికారి, పరశురాం గౌడ్ కోశాధికారి మేడ్చల్ మల్కాజ్గిరి, డానియల్ రాజు స్టేట్ వైస్ ప్రెసిడెంట్, ఆనందరావు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మీరు ఎస్‌బీఐ కార్డులు ఉపయోగిస్తున్నారా.? అయితే మీకో బ్యాడ్ న్యూస్..




దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన ఎస్‌బీఐ తమ ఖాతాదారులకు ఒక బ్యాడ్ న్యూస్ చెప్పింది. ఎస్‌బీఐ కార్డులపై ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఏ బ్యాంక్ అయిన తమ ఖాతాదారులకు అందించే కార్డులపై ఛార్జీలు వసూలు చేస్తుందనే విషయం తెలిసిందే. ఈ ఛార్జీలను బ్యాంకులు ఏడాదికి ఒకసారి అకౌంట్ హోల్డర్స్ నుంచి వసూలు చేస్తాయి. అయితే తాజాగా ఈ ఛార్జీలను పెంచుతూ ఎస్‌బీఐ నిర్ణయం తీసుకుంది. కొన్ని డెబిట్ కార్డులకు సంబంధించిన వార్షిక మెయింటెనెన్స్ ఛార్జీలను పెంచుతున్న ఎస్‌బీఐ అధికారికంగా ప్రకటించింది. పెంచిన ఈ ఛార్జీలు ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ఇందులో భాగంగా ఎస్‌బీఐ క్లాసిక్, సిల్వర్, గ్లోబల్, కాంటాక్ట్‌లెస్ డెబిట్ కార్డులపై ఛార్జీలను ఏకంగా రూ. 75 పెంచేసింది. ప్రస్తుతం ఈ కార్డులపై వార్షిక ఛార్జీ రూ. 125తో పాటు అదనంగా జీఎస్టీ ఉండగా ప్రస్తుతం దీనిని రూ. 200లతో పాటు జీఎస్టీకి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇక యువ, గోల్డ్, కాంబో డెబిట్ కార్డ్, మై కార్డ్ (ఇమేజ్ కార్డ్) వాంటి వాటిపై ఏకంగా 50 శాతం మేర ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఈ కార్డులపై వార్షిక ఛార్జీలు రూ. 175o జీఎస్టీగా ఉండగా, ప్రస్తుతం రూ. 250o జీఎస్టీకి పెంచచారు. వీటితో పాటు ప్లాటినమ్ డెబిట్ కార్డు ఛార్జీలను కూడా పెంచేశారు. వీటిపై యాన్యువల్ ఛార్జీలను 30 శాతం పెంచారు. ప్రస్తుతం వీటిపై ఏడాదికి రూ. 250 ప్లస్ జీఎస్టీగా ఉండగా, రూ. 325కి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఎస్‌బీఐ ప్రైడ్ ప్రీమియమ్ బిజినెస్ డెబిట్ కార్డు వంటి వాటి ప్రీమియం కార్డుల ఛార్జీల్ని రూ. 350 ప్లస్ జీఎస్టీ నుంచి రూ. 425 ప్లస్ జీఎస్టీగా నిర్ణయించింది. ఇక్కడ జీఎస్టీ ప్రతి దాంట్లో 18 శాతంగా ఉంటుంది. ఎస్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయంతో యూజర్లపై భారం పడనుంది.

## హీరో ఈవీ స్కూటర్‌పై షాకింగ్ ఆఫర్లు.. ఏకంగా రూ.27 వేల తగ్గింపు



భారతదేశంలో ఈవీ వాహన మార్కెట్ దినదినాభివృద్ధి చెందుతుంది. అన్ని కంపెనీలు సరికొత్త ఆఫర్లను అందిస్తూ ఈవీ వాహనాల కొనుగోలును ప్రోత్సహిస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో ఆర్థిక ముగింపు నేపథ్యంలో ప్రత్యేక ఆఫర్లను ఇస్తున్నాయి. తాజాగా హీరో మోటోకార్ప్‌కు సంబంధించిన ఎలక్ట్రిక్ బ్రాండ్ విడా ఎలక్ట్రిక్ స్కూటర్‌పై కంపెనీ ఆకర్షణీయమైన తగ్గింపులను అందిస్తోంది. ముఖ్యంగా మార్చి 31లోపు విడా ఈవీ స్కూటర్ కొనుగోలు చేస్తే రూ.27 వేల భారీ తగ్గింపును అందిస్తుంది. అయితే అధునాతన ఫీచర్లతో వచ్చే ఈవీ స్కూటర్‌పై ఆఫర్లను ఎలా పొందాలో? తెలుసుకుందాం. మార్చి నెలలో తమ అమ్మకాలను పెంచుకోవడానికి అనేక ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీదారులు ఆఫర్లు, డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ క్రమంలో విడా ఎలక్ట్రిక్ స్కూటర్‌పై హీరో ఎలక్ట్రిక్ కూడా డిస్కౌంట్లను అందిస్తోంది. మార్చి 2024లో విడా వీ1 లైనప్‌లో రూ. 27 వేల వరకు ఆదా చేసుకునే అవకాశాన్ని కంపెనీ అందిస్తోంది. కంపెనీ ఇచ్చిన సమాచారం ప్రకారం ఈ ప్యాకేజీ వాలిడిటీ ఐదేళ్లపాటు ఉంటుంది. ఈ స్కూటర్ మార్చి 31, 2024 లోపు కొనుగోలు చేసినట్లయితే ఐదు సంవత్సరాలు లేదా 50 వేల కిలోమీటర్ల పొడిగించిన బ్యాటరీ వారంటీని, రెండు వేల కంటే ఎక్కువ ఫాస్ట్ ఛార్జింగ్ పాయింట్‌లకు యాక్సెస్, ఉచిత సేవ, 24ఐ7 రోడ్‌సైడ్ అసిస్టెన్స్‌ను అందిస్తుంది. యాప్‌లో కనెక్టివిటీ, సేఫ్టీ ఫీచర్‌లను ఉపయోగించడానికి అనువుగా ఉంటుంది. హీరో కంపెనీకు సంబంధించిన విడా ఎలక్ట్రిక్ స్కూటర్ క్రూయిజ్ కంట్రోల్, బూస్ట్ మోడ్, టూ-వే థ్రోటెల్, కీ-లెస్ యాక్సెస్, ఏడు అంగుళాల టీఎఫ్‌టీ టచ్‌స్క్రీన్ వంటి అనేక ఫీచర్లతో అందిస్తున్నారు. కంపెనీ తెలిపిన వివరాల ప్రకారం ఈ స్కూటర్‌ను పూర్తి ఛార్జ్ తర్వాత 110 కిలోమీటర్ల వరకు నడపవచ్చు. దీని గరిష్ట వేగం గంటకు 80 కిలోమీటర్ల వరకు ఉంటుంది. విడా వీ1 ప్లస్ వేరియంట్‌ను హీరో మోటోకార్ప్ నుండి రూ. 97800 ఎక్స్-షోరూమ్ ధరతో కొనుగోలు చేయవచ్చు. అలాగే విడా వి1 ప్రో ఎలక్ట్రిక్ స్కూటర్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 1.26 లక్షలుగా ఉంది.

## న్యూ డిజైన్, కెమెరా అప్‌గ్రేడ్స్‌తో ఆకట్టుకోనున్న వన్‌ప్లస్ 13

వన్‌ప్లస్ 12కు కొనసాగింపుగా రానున్న వన్‌ప్లస్ 13 స్పెసిఫికేషన్స్ ఆన్‌లైన్‌లో లీకయ్యాయి. ఫ్రెష్ డిజైన్, కెమెరా అప్‌గ్రేడ్స్‌తో ఈ డివైజ్ కస్టమర్ల ముందుకు రానుందని చెబుతున్నారు. లీకైన వివరాల ప్రకారం కెమెరా మాడ్యూల్‌లో మార్పులతో పాటు డిజైన్‌లో మార్పుచేర్పులు ఉంటాయని భావిస్తున్నారు. రానున్న వన్‌ప్లస్ 13 రీవ్యాంప్డ్ కెమెరా మాడ్యల్ డిజైన్ కలిగిఉంటుందని వన్‌ప్లస్ క్లబ్ పోస్ట్ వెల్లడించింది. వన్‌ప్లస్ 12 సిరీస్‌లో కనిపించే డిజైన్‌కు భిన్నంగా వన్‌ప్లస్ 13 రీడిజైన్‌తో కస్టమర్ల ముందుకు రానుంది. ఒప్పో సబ్సిడరీ వన్‌ప్లస్ లేటెస్ట్ డివైజ్‌లో 50 ఎంపీ మెయిన్ కెమెరా, 6ఎక్స్ ఆప్టికల్ జూమ్‌తో కూడిన 50 ఎంపీ పెరిస్కోప్ కెమెరాలు వంటి ఫీచర్లను కలిగిఉంటుందని డిజిటల్ చాట్ స్టేషన్ అంచనా వేసింది. వీటికి తోడు వన్‌ప్లస్ 13 క్వాల్‌కాం నెక్ట్స్ జెన్ చిప్ స్నాప్‌డ్రాగన్ 8జెన్ 4చిప్‌సెట్‌పై రన్ అవుతుందని భావిస్తున్నారు. ఇక వన్‌ప్లస్ 13 2కే స్క్రీన్, అల్ట్రాసోనిక్ ఫింగర్‌ప్రింట్ సెన్సర్‌ను కలిగిఉంటుందని అంచనా.



# ఉన్నత పాఠశాలలో విద్యార్థుల జీవితాల్లో చెరగని ముద్ర

## • రాష్ట్ర గ్రీన్ కోర్ అవార్డు గ్రహీత ధర్మారం ఎంఈఓ • విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఛాయాదేవి





**ధర్మారం. డిసెంబర్ 30 (ది క్రైమ్ న్యూస్) :** ఎనిమిదేళ్లుగా ధర్మారం మండలానికి ఎంఈవో గా ధర్మారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తూ పదవీ విరమణ చేస్తున్న ఫినుమల్ల ఛాయాదేవి గురించి ప్రత్యేక కథనం 1984 సంవత్సరంలో కేవలం 398 రూపాయల వేతనం తో ఉపాధ్యాయ వృత్తిలోకి అడుగుపెట్టిన ఛాయాదేవి పెద్దపల్లి స్వస్థలం. స్వాతంత్ర్య సమరయోధులైన తండ్రి శంకరయ్య ప్రోత్సాహంతో సామాన్య మధ్య తరగతి కుటుంభం నుండి ఉన్నత చదువులు చదివి మొదటగా ప్రాథమిక ఉపాధ్యాయురాలిగా పెద్దపల్లి మండలం లోని చందపల్లిలో తన ఉపాధ్యాయ ప్రస్థానాన్ని ప్రారంభించింది. తర్వాత జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగామండల విద్యాధికారిణిగా విద్యారంగంలో ఎనలేని సేవలను అందించింది. ముఖ్యంగా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతగానో శ్రమించి ప్రధానోపాధ్యాయురాలిగా తను పనిచేసిన జూలపెల్లి, ధర్మారం మండల ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థుల జీవితాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. పని చేసిన ప్రతీ పాఠశాలలో విద్యార్థులకు కేరిర్ గైడెన్స్ క్లాసులు, ప్రేరణా తరగతులు, వ్యక్తిత్వ వికాశ శిక్షణలు ఏర్పాటు చేసి విద్యార్థులను ప్రోత్సాహించారు.. విద్యాభివృద్ధితో పాటు ప్రతీ సంవత్సరం వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించి విద్యార్థుల్లో శాస్త్రీయ భావనలు పెంపొందించించారు. అలాగే ప్రతీ సంవత్సరం విద్యార్థుల్ని జిల్లా స్థాయి నుండి ఢిల్లీ వరకు ఎర్రకోట, అక్షరధామ్, పార్లమెంట్, తాజ్ మహల్, మధుర శ్రీకృష్ణ టెంపుల్,గోల్డెన్ టెంపుల్, వాఘా సరిహద్దులో సైనిక శిభిరాల సందర్శన,రెండు తెలుగు రాష్ట్రల్లోని రామప్ప, బాసరా, భద్రాచలం, పాపికొండలు, గోల్కొండ, చార్మినార్ వంటి అనేక చారిత్రక ప్రదేశాలకు విద్యార్థుల్ని విజ్ఞాన విహార యాత్రలకు తీసుకువెళ్లెవారు అలాగే ప్రతీ సంవత్సరం వివిధ పండుగల నిర్వహణ, మాక్ ఎన్నికల నిర్వహణ, వార్షికోత్సవాలను నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను ప్రదర్శింపజేసేవారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నేషనల్ గ్రీన్ కోర్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిరక్షణ, కాలుష్య నివారణ, డెంగ్యూ నివారణ, అంటువ్యాధుల నిర్మూలన వంటి అంశాలపై అనేక అవగాహన సదస్సుల నిర్వహించటం చేశారు. ముఖ్యంగా పాఠ్యంశాలలో ఉన్న విషయాలను నిజజీవితంలో వినియోగపడేలా విద్యార్థులకు అవగాహన కల్పించేవారు. వీరి సేవలను గుర్తించిన ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ఛాయాదేవికి గ్రీన్ కోర్ అవార్డు ఇవ్వటం జరిగింది. సామాజిక సేవలో భాగంగా కొరమండల్ ఇంటర్నెషనల్, లయన్స్, ఆలయన్స్ క్లబ్బుల సహకారంతో పాఠశాల స్థాయిలో మండల స్థాయిలో అనేక కార్యక్రమాలను నిర్వహించారు. పదవ తరగతిలో 10 జిపియే సాధించిన విద్యార్థులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర స్థాయిలో విమానయాణం చేసే అదృష్టాన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందించారు. వందేమాతరం పౌండషన్ నిర్వహణలో రాష్ట్ర స్థాయిలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు రావటం జరిగింది. తన వద్ద విద్యనభ్యసించిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రవేటు ఉద్యోగాల్లో ఉన్నత స్థాయిలో ఉండటం వారి ఉత్తమ సేవలకు తార్కాణం. జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న సమయంలో పేదవాడి ఫిల్టర్, వ్యర్థలా పుట్టుక-సక్రమ నిర్వహణ పట్టిక, వంటి వినూత్న కార్యక్రమాలు విద్యార్థులతో చేయించి అనేక ఇన్ స్పయిర్ అవార్డులు గెలుపొందటం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలిగా పాఠశాల నిర్వహణలో ఉపాధ్యాయుల్ని సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి బాటలో నడిపారు.







ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం గల ఛాయాదేవి తాను చేపట్టిన కార్యక్రమాలు అన్ని విజయవంతం కావటం లో తోటి ఉపాధ్యాయుల సమిష్టి కృషి మరువలేనిదని పేర్కొంటారు ఛాయాదేవి. వీరి యొక్క విశేష సేవలను గుర్తించిన విద్యాశాఖ ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒకసారి పెద్దపల్లి జిల్లా స్థాయిలో అవార్డులు పొందటం జరిగింది. మరియు ఎల్. ఐ సి,ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చి తన అసమాన్య ప్రతిభతో ఉత్తమ సేవలను అందించినందుకు ధర్మారం మండల ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఛాయాదేవి మేడం గారిని ఆదర్శంగా తీసుకుని నేను ఉన్నత విద్యను అభ్యసించి మేడం చూపిన బాటలో పయనించి ప్రస్తుతం మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్ టీచర్ గా పనిచేయటం సంతోషంగా ఉంది. మేడం మాకు నేర్పిన క్రమశిక్షణ సంస్కారం ఎన్నడూ మరువలేము. మేడం శిష్యురాలిగా గర్వపడుతున్నాం. పదవీ విరమణ శుభాభినందనలతో -వనిత, మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్, దేశారాజ్ పల్లి ఉన్నత పాఠశాల, రామడుగు మండలం. సిలబస్ తో పాటు ఛాయాదేవి మేడం మాకు అనేక ప్రేరణా తరగతులను నిర్వహిస్తూ,వైజ్ఞానిక ప్రదర్శనల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తూ ఎల్లప్పుడూ మాకు మార్గదర్శిగా వ్యవహారిస్తూ మాలో ఉన్న ప్రతిభను వెలికి తీసి ఒక ప్రభుత్వ పాఠశాలలో చదివిన నన్ను డి.ఆర్.డి.ఓ లో మెటలాజికల్ ఇంజనీర్ గా తీర్చిదిద్దటం లో మా మేడం పాత్ర మరువలేనిది.- మహేశుల లైలా, డి.ఆర్.డి.ఎల్ ఇన్ డి.ఆర్.డి.ఓ కాంచన్ బాగ్, హైదరాబాద్.

# తీగల వంతెన, లోయర్ మానేరు డాం కట్టపైకి వెళ్ళుట నిషేధం

## • కరీంనగర్ పోలీసు కమీషనర్ అభిషేక్ మొహంతి



**కరీంనగర్ టౌన్, డిసెంబర్30(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ కమీషనరేటులో డిసెంబర్ 31 నాడు నూతన సంవత్సర కోసం జరుపుకునే వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కరీంనగర్ పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. దానిలో భాగంగా 31 వ తేదీ మంగళవారం సాయంత్రం 06:00 గంటల నుండి జనవరి 01వ తేదీ బుధవారం ఉదయం 05:00 గంటల వరకు కరీంనగర్ పట్టణ శివారులోని తీగల వంతెన, లోయర్ మానేరు డాం కట్టపైకి వెళ్ళుటకు అనుమతించబోమని, అక్కడ వేడుకల నిర్వహించుట నిషేదించడమైనదని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ప్రకటనలో తెలిపారు. వాహనదారులు ఈ విషయాన్నీ గమనించి ఇతర మార్గాల్లో వెళ్లాలన్నారు. అంతేకాకుండా రోడ్లమీద కూడా ఎటువంటి వేడుకలు నిర్వహించుటకుగాని, డీజే లను వినియోగించడం నిషేదాజ్ఞలు ఉన్నాయన్నారు. బైక్ సైలెన్సర్లను మార్చి శబ్దకాలుష్యం చేస్తూ రోడ్లపై తిరగడం, ట్రిపుల్ రైడింగ్ చేస్తూ పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తూ, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం సేవించి వాహనము నడుపుతూ పట్టుబడినా, ఎవరైనా ముందస్తు అనుమతులు లేకుండా జనసముహముగా ఏర్పడి కార్యక్రమాలు నిర్వహించినా, ప్రైవేట్ పార్టీలు నిర్వహించినా లేదా చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలు లేదా ప్రజాశాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చాలా కఠినంగా వ్యవహరిం చడంతోపాటు నూతన చట్టాలకనుగుణంగా పలుసెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంత వాతావరణంలో చట్ట పరిధిలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.

# మానకొండూరులో మండల స్థాయి సాంఘీక ప్రతిభ పరీక్షా



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల సాంఘిక శాస్త్ర ఫోరం కన్వీనర్లు పుల్లూరి రవీందర్, సంపత్ ల ఆధ్వర్యంలో మండల స్థాయిలో సాంఘిక ప్రతిభా పరీక్ష ను నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ మధుసూదనాచారి హాజరై మాట్లాడుతూ.... సమాజంలో ఉత్తమ పౌరులుగా కీర్తించడానికి, విలువలతో కూడిన నవ సమాజ నిర్మాణానికి ప్రతిభా పరీక్ష ఎంతో ఉపయోగకరమని, సివిల్ సర్వీసెస్, గ్రూప్ పరీక్షల్లాంటి పోటీ పరీక్షలకు సాంఘిక శాస్త్రంలో నిష్ణాతులైన వారే ఎంపికవుతారని సాంఘిక శాస్త్రాన్ని చిన్న చూపు చూడకుండా పదో తరగతి పరీక్షలో 10 జీపీఏ సాధించడానికి ప్రతిభా పరీక్ష ద్వారా తమ ప్రతిభను ఇంకా మెరుగుపరచుకొని జిల్లా,రాష్ట్రస్థాయిలో పాఠశాలలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.మండలంలోని వివిధ పాఠశాల నుండి మొత్తం 45 మంది విద్యార్థులు ప్రతిభా పరిక్షలో పాల్గొనగా వివిధ కాటగిరి లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి జిల్లా స్థాయి సాంఘిక ప్రతిభా పరీక్షకు ఎంపికైన విద్యార్థులక ఎంఈఓ మధుసూదనాచారి,నోడల్ అధికారి శ్రీనివాస్ ప్రశంసా పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు కనపర్తి దివాకర్, మురళీమోహన్, శ్రీనివాస్ వివిధ పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వామివార్లను దర్శించుకున్న ప్రభుత్వ విప్



**ధర్మపురి డిసెంబర్ 30, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు అలాగే అనుబంధ దేవాలయం లలో గల స్వామివార్లను స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ వారి కుమారునితో కలిసి స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి దేవస్థానం పక్షాన శ్రీ స్వామివారి శేష వస్త్రం ప్రసాదం ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు రమణయ్య, అర్చకులు నంబి నరసింహ మూర్తి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వామి వారిని దర్శించుకున్న భారతీయ సహసేవ ప్రముఖ్ మననీయ సూపర్ణ దేవి




**ధర్మపురి డిసెంబర్ 30, (ది క్రైమ్ న్యూస్):** దక్షిణా అస్సాం ప్రాంత పాచరిక అఖిల భారతీయ సహసేవ ప్రముఖ్ మననీయ సూపర్ణ దేవి సోమవారం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామినీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అలాగే ఈశాన్య రాష్ట్రాలలో లవ్ జిహాదులతోమతమార్పిడిలతోహిందుమహిళలుచాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఇలాంటి దాడులకు మనం హిందువులమంతా ఎదుర్కొనే సమయం ఆసన్నమైందని అందరూ కలిసికట్టుగా పోరాడే బాధ్యత మనందరిలోనూ ఉన్నదని అలాగే రాష్ట్రంలో జరుగుతున్నఅత్యాచారాలను కూడా ఆమెతీవ్రంగాఖండించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రాష్ట్ర సేవా సమితి తెలంగాణ ప్రాంత సంపార్క్ ప్రముక్ సింధు దిది, జిల్లా సంపర్క ప్రముఖ్ వీరభత్తిని కవోస్త, బీజేపీ జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, విశ్వ హిందు పరిషత్ మహిళ ప్రముక్ సంఘీ మంజుల, బిజెవైఎం అధ్యక్షులు భాస్కర్, పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ మద్దతు కోరిన మాజీ మేయర్ రవీందర్ సింగ్



**ధర్మపురి డిసెంబర్ 30, (ది క్రైమ్ న్యూస్):** న్యాయవాది, కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, మాజీ మేయర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రవీందర్ సింగ్ సోమవారం ధర్మపురి బార్ అసోసియేషన్ న్యాయవాదుల మద్దతు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు. రౌత్ రాజేష్, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు రామడుగు రాజేష్, ప్రధాన కార్యదర్శి బందెల రమేష్ , ఇమ్మడి శ్రీనివాస్, బతిని ఇంద్రకరణ్, పొలంపెల్లి లక్ష్మణ్, రావుల సరిత, ఓరుగంటి చంద్రశేఖర్, కస్తూరి శరత్, కలమడుగు కీర్తి, సాయి శ్రీ రమ్య, రవి రాజు న్యాయవాదులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు సాయం అందించిన దాతలు



**ధర్మపురి డిసెంబర్ 30, (ది క్రైమ్ న్యూస్):** నిరుపేద విద్యార్థులకు దాతలు యాభై సైకిళ్లను సాయం అందించ్చినట్లు సామాజిక సేవకులు రేణికుంట రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల డిసెంబర్ 3 న పెట్టిన ఫేస్ బుక్ పోస్ట్ కు స్పందించిన దాతలు రూ. 2.50 లక్షలు విరాళాలు అందించారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల పాఠశాలకు చెందిన పేద విద్యార్థుల్లో 50 మందికి ధర్మపురి సి. ఐ. రామ్ నర్సింహారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయించడం జరిగిందని రమేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై ఉదయ్ కుమార్, ఎంఈఓ ఉదయ్ కుమార్, ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ శుభాకార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావులపల్లి వెంకటరమణ, శ్రీ కృష్ణ ఫౌండేషన్ నిర్వాహకుడు ఓగుల అజయ్, సత్యసాయి అభ్యాసం సభ్యులు ఎర్ర సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజకీయాలలో మన్మోహన్ సింగ్ ఒక మహోన్నత శిఖరం

## - డాక్టర్ మన్మోహన్ సింగ్‌ని స్మరించుకుని నివాళులు అర్పించిన ఓసీపీ-టు ఐఎన్టీయూసి నాయకులు

**రామగిరి, ( ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 30:** దేశ రాజకీయాలలో మన్మోహన్ సింగ్ ఒక మహా ఉన్నత శిఖరమని ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి అన్నారు. సింగరేణి సంస్థ ఆర్.జి -త్రీ ఓసీపీ-టు లో ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఫిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ ఆధ్వర్యం లో డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి, ఉద్యోగులందరూ వారి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ భారత్ దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకొని, వారి యొక్క కృషిని కొనియాడారు. వారు ముఖ్యంగా ఆర్థిక రంగం లో అందించిన విశిష్ట సేవలకు గాను దేశ జీడీపీ పెరిగింది అని, అలాగే సమాచార హక్కు చట్టం,విద్య హక్కు చట్టాలను తీసుకొచ్చారని, న్యూక్లియర్ అగ్రిమెంట్ చేశారు అని, తెలంగాణ ఉద్యమం జరుగుతున్న సమయంలో తెలంగాణ బిల్లు ను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్ర కల సాకారం కావడానికి సోనియా గాంధి తో పాటు మన్మోహన్ సింగ్ కూడా కీలకంగా వ్యవహరించారని గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఐఎన్టీయూసీ నాయకులు పాల్గొన్నారు.





# వార్షికోత్సవ సభకు తరలిన సీపీఐ నేతలు

**తొర్రూర్,(ది క్రైమ్ న్యూస్):** భారతదేశంలో 100 సంవత్సరాలు మొట్టమొదటి పార్టీ సిపిఐ,,, జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమా బిక్షపతి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో ఒక లక్ష మందితో జరుగుతున్న శతవార్షికోత్సవ ప్రారంభ బహిరంగ సభకు సిపిఐ నేతలు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా లిసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమా బిక్షపతిలి మాట్లాడుతూ దేశంలో స్వతంత్రం కంటే ముందు ఆవిర్భవించి నాటినుండి నేటి వరకు ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు ఈ దేశంలో పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా అనగారిన ప్రజల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ అన్నారు దేశంలో




కార్మికుల కోసం అన్ని వర్గాల ప్రజల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అనునిత్యం టు ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు ఈ సందర్భంగా 99వ ఆవిర్వ దినోత్సవాలు పూర్తిచేసుకుని 100 వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా నేడు నల్గొండ జిల్లా కేంద్రంలో ఒక లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు జిల్లా నుండి సిపిఐ నేతలు బయలుదేరి వెళ్ళామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సాయి రెడ్డి నరసింహారెడ్డి, వీరన్న, మంగళపల్లి మల్లయ్య, యాకయ్య, బొల్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలు ఆచరించండి

## - ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ - వైస్ ప్రెసిడెంట్ -జమాత్ ఇ ఇస్లామీ హింద్

**రామగిరి(ది క్రైమ్ న్యూస్) డిసెంబర్ 30:** మొహమ్మద్ ప్రవక్త ప్రవచనాలను తప్పకుండా ఆచరించాలని జమాతే ఇస్లామి హింద్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం, తీరిక సమయం ఇవి రెండూ దేవుడు ప్రసాదించిన రెండు గొప్ప వరాలు. ఈ రెంటి విషయంలో మనిషి ఏమరుపాటుకు, నష్టానికి గురవుతాడు. – (ముహమ్మద్ (స)ఐదు విషయాలను ఐదు విషయాలకు పూర్వం మేలైనవిగా భావించండి. యవ్వనాన్ని వృద్ధాప్యానికి పూర్వం, అరోగ్యాన్నిఅనారోగ్యానికి పూర్వం, కలిమిని లేమికి పూర్వం, తీరిక సమయాన్ని పనుల్లో లీనమవ్వక పూర్వం, జీవితాన్ని మరణానికి పూర్వం మేలైనవిగా భావించండి. – (ముహమ్మద్ స)ఆణిముత్యాల్లాంటి ఈ ప్రవచనాలు సమయం విలువను, కాలం గొప్పతనాన్ని తెలియజేస్తాయి. ఒక మనిషి పరాజితుడో, విజయవంతుడో తెలుసుకోవడానికి అతను తన సమయాన్ని, డబ్బును వినియోగించే విధానాన్ని గమనిస్తే సరిపోతుంది. ఏడాది కాలం విలువ తెలుసుకోవాలంటే పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థిని అడిగి చూడాలి. ఒక నెల విలువ తెలియాలంటే ఆ నెల జీతం రాని ఉద్యోగిని అడగాలి. దవాఖానలో వైద్యం కోసం చేరిన రోగి ఒక వారం రోజుల విలువెంతో మనకు వివరిస్తాడు. ఒక్క రోజు విలువ గురించి తెలుసుకోవాలంటే ఒక రోజంతా ఉపవాసమున్న వ్యక్తిని పరిశీలించాలి. ఎవరి కోసమైనా ఎంతో ఆతృతతో ఎదురుచూస్తున్న వ్యక్తిని అడిగి చూస్తే గంట సమయం ఎంత విలువైందో మనకు తెలుస్తుంది. ఒక్క నిమిషం ఎంత విలువైందో చివరి నిమిషంలో రైలు అందుకోలేకపోయిన ప్రయాణికుడిని చూస్తే అర్థమవుతుంది. రెప్పపాటులో ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన వ్యక్తి మనకు సెకను విలువను విడమరచి చెప్తాడు. సమయం విలువను మంచు దిమ్మల వ్యాపారి ద్వారా చక్కగా అర్థం చేసుకోవచ్చు. "నా పెట్టుబడి బజారులో కరిగిపోతూ ఉంది. నాపై కనికర చూపండి" అని అతడు కేకలు వేస్తూ తన జీవనోపాధిని కొనసాగిస్తాడు. దీన్ని బట్టి జీవితంలో ప్రతి క్షణం, ప్రతి గంట, ప్రతి రోజు విలువైందేనని మనకు అవగతం అవుతుంది. ఇంతటి విలువైన సమయాన్ని దుర్వినియోగం చేసుకున్న వారు తీవ్ర నష్టానికి గురవుతారని ఖుర్ఆన్ హెచ్చరిస్తోంది. ఇస్లామీయ ఆరాధనలన్నీ సమయపాలనను నేర్పుతాయి. ఐదు పూటలా నమాజ్



వేళప్రకారం చేయాలి. మక్కా యాత్రను జిల్ హజ్ నెలలో పూర్తి చేస్తేనే హజ్ క్రతువు పూర్తవుతుంది. ఉపవాసాలు రమజాన్ నెలలో పాటిస్తేనే వాటి ఉద్దేశం నెరవేరుతుంది. ఇలా ప్రతీ ఆరాధనా సమయ పాలనను, సమయ ప్రాముఖ్యతను, నిర్దిష్ట కాల పరిమితిలో దాన్ని పూర్తి చేయాల్సిన ఆవశ్యకతను మనకు తెలియజేస్తాయి. మనిషికి ఉండాల్సిన అసలైన సంపద ఈ లోకంలో వేగంగా పరుగెడుతున్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవడమేనన్న విషయం ఇస్లాం బోధనలు మనకు తెలియజేస్తాయి. మన "జీవిత కాలాన్ని" తప్పుడు పనుల్లో వెచ్చిస్తే ఆ కాలమే మనల్ని వినాశనం చేస్తుంది. ఇంతటి విలువైన సమయాన్ని నేడు కొందరు టైమ్ పాస్ చేసి గడపడం ఫ్యాషనైపోయింది. కొంతమంది నిద్రకే ఎక్కువ కాలాన్ని కేటాయిస్తారు. మనిషి సగటు జీవితం 60 ఏండ్లు. ఇందులో 20 ఏండ్లు నిద్రకే పోతుంది. మిగిలిన 40 ఏండ్ల కాలంలో మనిషి తన జీవితాన్ని సవ్యంగా, మంచి పనుల్లో గడపాలి. అలా చేస్తేనే చనిపోయాక సమాధిలో వేల సంవత్సరాలు పుణ్యఫలంతో హాయిగా విశ్రాంతి తీసుకోవచ్చు. కాలం కత్తి లాంటిదంటారు ఇమామ్ షాఫయీ రహ్మలై. కాలాన్ని సద్వినియోగం చేసుకోకుంటే అతి కత్తిలాగా మనల్ని పొడిచేస్తుందని ఆయన అంటారు. జీవితం చాలా చిన్నది. ప్రవక్త హజ్రత్ నూహ్ (అలై) మరణ సమయం ఆసన్నమైనప్పుడు ఈ ప్రపంచాన్ని ఎలా అనుభవించారు? అని మృత్యుదూత అడిగాడు. 'నేను ఇంటిలోని ఒక తలుపు నుండి ప్రవేశించాను. మరో ద్వారం గుండా వెళ్లిపోతున్నాను' అంటూ జీవితం క్షణ భంగురమైనదనే విషయాన్ని సరళంగా వివరించారు. వేలాది సంవత్సరాల క్రితం నూహ్ సుమారు వెయ్యి సంవత్సరాలు జీవించారు. అందుకే ఈ చిన్నజీవితాన్ని అర్థవంతంగా గడపాలంటారు ప్రవక్త మహనీయులు. 'ఏ వ్యక్తి రెండు రోజులు ఒకేలా గడిస్తే అతను వినాశనం పాలైనట్లే' అన్నారు హజ్రత్ అలీ. నిన్నటి రోజు కంటే ఈ రోజు మరింత అర్థవంతంగా గడవాలన్నదే ఆయన ఉద్బోధ. వివేకవంతుడైన వ్యక్తి తన సమయాన్ని నాలుగు భాగాలుగా విభజించుకోవాలంటారు ప్రవక్త ఇబ్రాహీం (అలై). ఒక భాగం దైవారాధన కోసం, ఆత్మ పరిశీలన కోసం ఒక భాగం, సృష్టి నిర్మాణం, పరిశీలన కోసం మరో భాగాన్ని, తన కోసం, తన కుటుంబం కోసం నాలుగో భాగాన్ని విభజించుకోవాలని చెప్పారు.ఇవే నా చివరి క్షణాలన్న స్పృహతో జీవితం గడపాలంటారు ఇమామ్ గజాలి. గడిచిపోయిన కాలాన్ని గురించి చింతిస్తూ కూర్చోకూడుద. అలాగే రాబోయే భవిష్యత్తు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అయన అంటారు. మన చేతిలో ఉన్న వర్తమాన కాలంలో సంతృప్తిగా, దైవాదేశాలకు కట్టుబడి జీవిస్తే జీవితం సాఫీగా సాగిపోతుంది అంటారు. జీవితమనే గ్రంథంలో 2024 సంవత్సరం అనే పేజీకి వీడ్కోలు పలుకుతున్నాం. 2025 అనే ఖాళీ పేజీని తెరవబోతున్నాము. ఇప్పుడా పేజీని అందంగా మలుచుకుందాం. ఇందులో మంచి కథలు, కథనాలు రాయడమనేది మీ చేతిలోనే ఉంది. మీ మంచి ప్రవర్తన, మంచి ఆలోచనలతో మీ జీవిత గ్రంథంలో మంచి స్టోరీని మొదలెట్టండి. గత పేజీలను చూసి కుమిలిపోయేలా కాకుండా, గర్వపడేలా చూసుకోండి. హ్యాపీ న్యూ ఇయర్! ఇస్లాం మత పెద్దలు-టెమీస్ కౌన్సలర్ -

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

## - ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్..




**ముత్తారం.డిసెంబర్.30.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల ప్రజలందరూ డిసెంబర్ 31న జరుపుకునే నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో డి.జె.లు, ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంను వినియోగించరాదని మద్యం సేవించి రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్,రాంగ్ రూట్,ట్రిపుల్ డ్రైవింగ్ చేస్తూ వాహనములు నడపరాదని అన్నారు. డిసెంబర్ 31వ తేదీన రాత్రి వేళ కేకలు వేస్తూ వాహనాలపై తిరగుతూ గుంపులు, గుంపులుగా చేరి నడి రోడ్డుపై కేకులు కోసి అల్లర్లు,గొడవలకు, బెదిరింపులకు పాల్పడరాదని హెచ్చరించారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా ఈవ్ టీజింగ్ కు పాల్పడినా చట్ట రీత్యా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.ఈ విషయాలను తల్లిదండ్రులు గమనించి తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.

# సీనియర్ అండ్ జూనియర్ సివిల్ జడ్జెస్ కోర్టు ఏజీపీగా ఉప్పు రాజు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి సీనియర్ అండ్ జూనియర్ సివిల్ జడ్జెస్ కోర్ట్ ఏజీపీగా పెద్దపల్లి పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది ఉప్పు రాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఉప్పు రాజును పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మిత్రులు అభిమానులు ఘనంగా సన్మానించారు.

# రోడ్లపై కేక్‌లు కట్ చేస్తే కేసులు తప్పవు

## - జమ్మికుంట సీఐ వరగంటి రవి



**జమ్మికుంట డిసెంబర్ 30 (ది క్రైమ్ న్యూస్):** నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి ఇతరులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించుకోవాలి అని సిఐ రవి అన్నారు. కొత్త సంవత్సరానికి పురస్కరించుకొని ట్రిబుల్ రైడింగ్ గాని ర్యష్ బైక్ డ్రైవింగ్ గాని ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించడం, రాకపోకలకు అంతరాయం కలిగించడం డీజే స్పీకర్లు పెట్టి రోడ్లపై కేకులు కట్ చేయడం, రోడ్లపై మద్యం సేవిస్తూ తిరగడం మొదలగునవి చేసినచో చర్యలు తప్పవు అని తెలిపారు.


# పెళ్లికి నిరాకరించిన ప్రియురాలి కుటుంబం.. జిలెటిన్ స్టిక్‌తో పేల్చుకున్న యువకుడు




**బెంగళూరు:** ప్రేమించిన యువతితో పెళ్లికి ఆమె కుటుంబం నిరాకరించింది. ఈ నేపథ్యంలో ప్రేమికుడు ఆమె ఇంటి ముందు జిలెటిన్ స్టిక్‌తో పేల్చుకున్నాడు. పేలుడు తీవ్రత వల్ల ఆ యువకుడు మరణించాడు. అతడి తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటకలోని మాండ్యా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కాలేనహళ్లి గ్రామానికి చెందిన 21 ఏళ్ల రామచంద్ర అదే ప్రాంతానికి చెందిన మైనర్ బాలిక ప్రేమించుకున్నారు. గత ఏడాది ఆ అమ్మాయి, అతడు కలిసి ఇంటి నుంచి పారిపోయారు. ఈ నేపథ్యంలో యువతి కుటుంబం ఫిర్యాదుతో పోక్సో చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద రామచంద్రపై పోలీసులు కేసు నమోదు చేశారు. అరెస్టైన అతడు మూడు నెలలు జైలులో ఉన్నాడు. అమ్మాయి కుటుంబంతో రాజీ నేపథ్యంలో అతడిపై నమోదైన కేసును కొట్టివేశారు. కాగా, సెటిల్‌మెంట్ తర్వాత కూడా ఆ అమ్మాయితో సంబంధాన్ని రామచంద్ర కొనసాగించాడు. వారిద్దరూ పెళ్లి చేసుకోవాలని భావించారు. అయితే యువతి కుటుంబం దీనికి నిరాకరించింది. చట్టబద్ధమైన వయస్సు వచ్చిన తర్వాత మరో వ్యక్తితో ఆమెకు పెళ్లి చేయాలన్న యోచనలో వారు ఉన్నారు. మరోవైపు ప్రేమించిన యువతితో పెళ్లికి ఆమె కుటుంబం తిరస్కరించడంపై రామచంద్ర కలత చెందాడు. డిసెంబర్ 29న ప్రియురాలి ఇంటి బయట జిలాటిన్ స్టిక్‌తో తనను తాను పేల్చుకున్నాడు. పేలుడు ధాటికి అక్కడికక్కడే అతడు మరణించాడు. దీంతో రామచంద్ర కుటుంబం ఫిర్యాదుతో అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

# పసుపు పాలా..? పసుపు నీళ్లా..?

## ఆరోగ్యానికి ఏది బెటర్.. అసలు విషయం తెలిస్తే..



పసుపులో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. అందుకే పసుపును ఆయుర్వేదంలో కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. వాస్తాయి.. పసుపు ఒక మసాలా దినుసు.. దీనిని పురాతన కాలం నుంచి వంటలలో ఉపయోగిస్తున్నారు. పుసుపు వివిధ జీవన ప్రక్రియలకు తోడ్పడే యాంటీ బయోటిక్, కాన్సర్ నిరోధక, ఇన్‌ఫ్లమేషన్ నిరోధించేవి, ట్యూమర్ కలుగకుండా వుండే, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు.. అనేక వ్యాధులతో పోరాడటానికి, మంచి ఆరోగ్యాన్ని అంటే మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుంది. అయితే, పసుపు ప్రయోజనాలను పొందే విషయానికి వస్తే, రెండు ప్రసిద్ధ ఎంపికలు ఉన్నాయి.. చాలా మంది పసుపు పాలు లేదా పసుపు నీరు.. తీసుకుంటూ ఉంటారు. ఇవి రెండూ కూడా ఆరోగ్యానికి మంచిదే.. రెండు పానీయాలు చాలా ప్రయోజనాలను అందిస్తాయి.. అయితే ఏది మంచిది? దేని వల్ల ఎక్కువ ప్రయోజనాలు అందుతాయి అనే విషయాలపై తరచూ సందేహం వ్యక్తమవుతుంటుంది.. పసుపును ఎలా తీసుకున్నా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని.. అయితే.. వ్యక్తిగత అవసరాలు.. పానీయాల నుంచి మీరు పొందాలనుకుంటున్న ఆరోగ్య ప్రయోజనాలపై మీ ఎంపిక ఆధారపడి ఉంటుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.పసుపు పాలు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు.. శోథ నిరోధక లక్షణాలు: పసుపులో కర్కుమిన్ ఉంటుంది.. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. పసుపు పాలు తీసుకోవడం వల్ల కీళ్లనొప్పులు, కీళ్ల వాతం ఇంకా వంటి ఇన్ఫ్లమేటరీ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇమ్యూనిటీ బూస్టర్: పసుపులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.. ఇంకా రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు ఉన్నాయి. పసుపు పాలు క్రమం తప్పకుండా తాగడం వల్ల రోగనిరోధక శక్తిని బలోపేతం చేయవచ్చు. ఇది శరీరం అంటువ్యాధులు, పలు వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. మెరుగైన జీర్ణక్రియ: పసుపు పిత్త ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. పసుపు పాలు అపానవాయువు, గ్యాస్, అజీర్ణం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి.నిద్రను మెరుగుపరుస్తుంది : వెచ్చని పాలు శాంతపరిచే ప్రభావాన్ని కలిగి ఉంటాయి. పసుపుతో కలిపినప్పుడు, ఇది విశ్రాంతిని ప్రోత్సహిస్తుంది.. ఇంకా నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. పసుపు నీరు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు.. నిర్విషీకరణ: పసుపు కాలేయాన్ని శుభ్రపరచడానికి, శరీరంలోని మొత్తం నిర్విషీకరణ ప్రక్రియను మెరుగుపరచడంలో సహాయపడే లక్షణాలను కలిగి ఉంది.. బరువు నియంత్రణ: జీవక్రియను నియంత్రిస్తుంది. ఇంకా వాపును తగ్గించడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఆరోగ్యకరమైన చర్మం: పసుపు నీరు తాగడం వల్ల దాని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాల వల్ల క్లియర్, గ్లోయింగ్ స్కిన్ పొందవచ్చు. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: పసుపు పాలు వలె, పసుపు నీరు కూడా పిత్త ఉత్పత్తిని పెంచడం, జీర్ణవ్యవస్థలో మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియకు సహాయపడుతుంది.

# నాన్‌స్టిక్ పాత్రల్లో వంట చేస్తే ఎంత డేంజరో తెలుసా? పాత తరం పద్ధతులే బెటర్




శరీరంలోని పోషకాహార లోపాలను పూరించడం నుంచి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడం వరకు ఆహారం కీలక పాత్ర వహిస్తుంది. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్' ప్రచురించిన నివేదిక ప్రకారం.. శరీరానికి వచ్చే వ్యాధుల్లో 56 శాతం తప్పుడు ఆహార అలవాట్ల వల్లే వస్తున్నాయట. సమతుల్య ఆహారంపై మార్గదర్శకాలను కూడా ప్రచురించింది. నాన్ స్టిక్ పాత్రల్లో ఆహారం వండడం వల్ల ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఆరోగ్యం కోసం మట్టి పాత్రల్లో వండాలని సిఫార్సు చేస్తోంది. అనారోగ్యకరమైన ఆహారం శరీరంలో వివిధ వ్యాధులకు కారణమవుతుంది. అయితే మనం ఏ పాత్రలు వాడుతున్నామో, ఎలా వండుతున్నామో ఓసారి గమనించుకోవాలి. నేటి కాలంలో ప్రతి ఒక్కరి ఇళ్లలో నాన్‌స్టిక్ పాత్రల వినియోగం పెరిగిపోయింది. పాతకాలం నాటి మట్టి పాత్రల వాడకం తగ్గిపోయింది. ఆరోగ్యాన్ని పాడుచేసే నాన్‌స్టిక్ వంటసామాన్లు వంటగది నిండా ఆక్రమించాయి. కానీ నాన్ స్టిక్ పాత్రలను ఉపయోగించకుండా దూరంగా ఉండాలని సూచిస్తోంది. బదులుగా పర్యావరణ అనుకూలమైనది మట్టి కుండలలో వండాలని సిఫార్సు చేస్తుంది. అలాగే ప్రోటీన్ సప్లిమెంట్లకు కూడా దూరంగా ఉండాలని చెబుతోంది. అవి నిర్జలీకరణం, పోషకాల అసమతుల్యతకు కారణమవుతాయట. వీటివల్ల మూత్రపిండాలు కూడా దెబ్బతింటాయని పేర్కొంది. సమతుల్య ఆహారంపై దృష్టి పెట్టాలని, మట్టిపాత్రల్లో వంట చేయడం ఆరోగ్యానికి శ్రేయస్కరమని చెబుతోంది. మట్టిపాత్రల్లో వంట చేయడం వల్ల ఏంటీ ప్రయోజనం? తక్కువ నూనె మట్టి పాత్రల్లో రుచిగా వంట చేయొచ్చు. అలాగే ఆహారం సహజ రుచి అలాగే ఉంటుంది. ఆహారంలోని పోషక విలువలు కూడా కోల్పోవు. బదులుగా ఆహారంలో యాసిడ్ పరిమాణం తగ్గుతుంది. మట్టి కుండల్లో వండడం వల్ల కూడా ఆహారంలోకి హానికరమైన రసాయనాలు విడుదల కావు. ఇలాంటి ఆహారం తింటే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా తగ్గుతాయి. నిజానికి, అధిక ఉష్ణోగ్రతల వద్ద నాన్‌స్టిక్ పాన్‌లలో వండడం వల్ల విషపదార్థాలు విడుదలవుతాయి. ఇది ఊపిరితిత్తులను దెబ్బతీస్తుంది. దీర్ఘకాలిక అనారోగ్యానికి కారణం అవుతుంది. అందుకే మట్టి కుండలలో వండాలని అలాగే స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలలో ఆహారాన్ని తినాలని సిఫార్సు చేస్తోంది. అవి ఇతర లోహ పాత్రల కంటే మన్నికైనవి. పరిశుభ్రమైనవి. పైగా శుభ్రం చేయడం కూడా చాలా సులభం. వంటేకాదు మట్టి లేదా సిరామిక్ పాత్రల్లో ఆహారాన్ని భుజించవచ్చు కూడా.

# అదీ లెక్క.. ఇది తింటే రక్తం పలుచుగా అవుతుంది.. గుండె జబ్బులు పరార్



ఈ మధ్య చిన్న వయసులోనే గుండె జబ్బులు వస్తున్నాయ్.. తక్కువ ఏజ్‌లోనే బీపీ సమస్యలు వెంటాడుతున్నాయ్. ఈ కారణాలతో రక్తం చిక్కబడుతోంది. ఆ రక్తాన్ని గుండె సరిగ్గా పంప్ చేయలేకపోతుంది. దీంతో రక్త ప్రసరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రక్తం పలుచగా ఉంటేనే..గుండె పంప్ చేసేందుకు ఈజీ అవుతుంది. అందుకే ఈ మధ్య కాలంలో కొంతమంది సమస్యలు ఉన్నా, లేకపోయినా రక్తాన్ని పలుచన చేసే మెడిసిన్ వాడుతున్నారు. గుండె సమస్యలు, హైబీపీ వంటి సమస్యలు ఉన్నవారు.. ఇవి ఒకసారి మొదలెడితే లైఫ్ లాంగ్ వాడాల్సి ఉంటుంది. మీ లైఫ్ స్టైల్ మార్చుకోకపోతే.. జీవితం కాలం ఈ మెడిసిన్ వాడాల్సి ఉంటుంది. ప్రధానంగా తక్కువ నీరు తాగడం, ఎక్కువ ఉప్పు వినియోగం.. నూనె, నెయ్యి లాంటివి ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తం చిక్కగా అవుతుంది. ఆయిల్ లేకుండా, ఉప్పు లేకుండా.. రా ఫుడ్ ఎక్కువ తీసుకోవడం వల్ల రక్తం పలుచగా అవుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మార్నింగ్, ఈవెనింగ్ ఎక్కువ ఉడకని ఆహారానికి ప్రాధాన్యత ఇస్తూ.. మధ్యాహ్నం ఉడికిన ఫుడ్ తిన్నా అందులో ఉప్పు లేకుండా చూసుకుంటే రక్తం చిక్కబడటం ఆగుతుందని చెబుతున్నారు. ఇలా ఫాలో అయితే నెలా, రెండు నెలల తర్వాత మెడిసిన్ మానిసేనా ఇబ్బంది ఉండదని ప్రకృతి వైద్యులు మంతెన చెబుతున్నారు. ఎప్పుడైనా పండక్కి, పబ్బానికి ఉప్పు ఉన్న ఆహారం తింటే పర్లేదు కానీ.. రోజూ ఉప్పు తగినంత వేసిన ఆహారం తింటే తిప్పలు తప్పవంటున్నారు. మనిషి ఆరోగ్య వ్యవస్థను పాడు చేయడానికి ఉప్పే ప్రధాన కారణమని ఆయన అంటున్నారు. మనం తినే ఆహారమే మన హెల్త్‌నుడిపెండ్ చేస్తుందని చెబుతున్నారు.

# ఇలా చేస్తే.. పాడైపోయిన లివర్ ఒక్క దెబ్బతో శుభ్రం అవుతుంది..



మన శరీరంలో అన్నింటికంటే ఎక్కువ బాధ్యతలు నిర్వర్తించే అవయవం లివర్. మనం తినే ఎరువులు, పురుగు మందులు, కార్బైడ్ దోషాలు, మనం మింగిన మందుల్లో ఉండే కెమికల్ దోషాల్ని క్లీన్ చేసేది లివర్.అలానే వాటర్ పొల్యూషన్, ఎయిర్ పొల్యూషన్‌ని క్లియర్ చేసేది లివర్. అలాగే మన శరీరంలోని వివిధ రకాల టక్సిన్లను బ్రేక్ డౌన్ చేసి బయటకు పంపేది లివర్. ఇంకా ఎన్నో పనులు చేసే లివర్‌ను ఈ మధ్య ఇబ్బంది పెడుతున్న పెద్ద సమస్య ఫ్యాటీ లివర్. అలానే లివర్ సాగిపోవడం, గట్టిపడిపోవడం వంటి కేసులు కూడా చూస్తున్నాం. అలానే లివర్ సిర్రోసిస్ సమస్యలు కూడా ఈ మధ్య ఎక్కువగా వింటున్నాం. అవసరానికి మించి నూనె పదార్థాలు, కొవ్వు పదార్థాలు ఎక్కువ తినడం వల్ల లివర్ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని.. ప్రకృతి వైద్యులు మంతెన సత్యనారాయణ రాజు తెలిపారు. లివర్‌ను రక్షించిండానికి మెడిసిన్స్ కూడా పెద్దగా ఉపయోగపడవని ఆయన చెప్పారు. మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవడమే లివర్‌కు మెడిసిన్ అని చెప్పారు. లివర్‌కు సూక్ష్మ పోషకాలు కావాలని.. అవి వండిన ఆహారాల్లో ఉండవని మంతెన చెబుతున్నారు. రోజులో 60 శాతం అయినా ఉడకని ఆహారం తీసుకుంటే ఈ సమస్యల నుంచి బయట పడొచ్చని చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల విటమిన్స్, మినరల్స్ అందుతాయంటున్నారు. మధ్యాహ్నం మాత్రమే ఉడికిన ఆహారం తీసుకుని.. మార్నింగ్, ఈవెనింగ్.. జ్యూసులు, మొలకెత్తిన గింజలు, పండ్లు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇవి మీ లివర్‌ను తిరిగి హెల్దీ చేయడంలో సాయపడతాయంటున్నారు. అలానే సాయంత్రం 7 లోపు డిన్నర్ కంప్లీట్ చేయడం వల్ల లివర్ తనను తాను రికవర్ చేసుకుంటుందని మంతెన చెబుతున్నారు.

# ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ బదులుగా వైట్‌రైస్ తింటున్నారా.? ఇది తప్పక తెలుసుకోండి.!



ఈ ఉరుకుల పరుగుల జీవితంలో పొద్దున్న లేచిన మొదలు.. నైట్ నిద్రపోయేవరకు ఎవరు ఏమి చేస్తున్నారో..? ఏ టైంకి ఏది తింటున్నారో.? ఎవ్వరికీ అర్థం కావట్లేదు. సాధారణంగా అందరూ మార్నింగ్ 10 గంటలలోపు టిఫిన్ తింటుంటే.. ఈకాలం యువత దాదాపుగా 11 గంటలకు తమ బ్రేక్‌ఫాస్ట్‌ను పూర్తి చేస్తున్నారు. సరే ఇదంతా పక్కనపెట్టండి.. ఇప్పుడంటే టిఫిన్స్ అవి ఉన్నాయ్ గానీ.. కొన్ని సంవత్సరాల క్రితం మన పూర్వీకులు టిఫిన్ చేయకుండా ఉదయాన్నే వైట్ రైస్ తిని కూలీ పనులకు వెళ్తుండేవారట. ఆసమయంలో వారికి ఎలాంటి ఇబ్బందులు లేవు. ఇన్‌ఫ్యాక్ట్ మన కంటే..వారి శారీరిక బలమే ఎక్కువ అని చెప్పొచ్చు. అయితే ఇప్పటి జనరేషన్ టిఫిన్ బదులుగా అన్నం తింటే.. అధిక బరువు పెరుగుతారని.. అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని చెబుతుంటారు. మరి ఇంతకీ ఉదయాన్నే అన్నం తినడం మంచిదా.? కాదా.? ఉదయాన్నే అన్నం తినడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. కానీ వైట్ రైస్ మోతాదు తక్కువ ఉండేలా చూసుకోవాలి. మనం పొద్దునే లేచిన వెంటనే శరీరానికి చురుకుదనం కావాలి. అలాగే శక్తి కూడా చాలా అవసరం. ఈసమయంలో బరువును కంట్రోల్ చేసుకోవాలనుకునే వారు.. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉదయం పూట అన్నం తింటే.. రక్తంలోని చక్కెర స్థాయి కంట్రోల్‌లో ఉంటుంది. అయితే ఆ మార్నింగ్ సమయంలో అన్నం మోతాదు కూడా తక్కువ ఉండేలా చూసుకోవాలి. ఉదయం పూట అన్నం మోతాదు ఎక్కువగా ఉంటే.. లేనిపోని సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఏది ఏమైనా ఆహార పదార్థం ఏదైనా.. తక్కువ మోతాదులో తినడం వల్ల ఆరోగ్యానికి మంచిది. ఆరోగ్యానికి మేలు చేస్తుందని.. ఏ ఆహారమైనా.. మోతాదుకు మించి తింటే.. లేనిపోనీ ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయి. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి..పైవార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.

# వార్నీ వెల్లుల్లి తొక్కలకు ఇంతుందా..? తెలిస్తే.. ఇకపై భద్రంగా దాచుకోవాల్సిందే..!



వెల్లుల్లి పొట్టులో యాంటీ ఆక్సిడెంట్లలు సమృద్ధిగా ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాని తొలగించిడంలో ఎంతో మేలు చేస్తాయి. ఇవన్నీ చర్మానికి ఎంతో మేలు చేకూరుస్తాయి. ఈ పొట్టును పేస్ట్‌లా తయారు చేసి దాంట్లో కాస్త నీళ్లు కలిసి వాడుకోవాలి. దీనిని దురద, పింపుల్స్ ఉన్నచోట రాసుకుంటే మంచి ఫలితం లభిస్తుంది. అలాగే అనారోగ్య సమస్యల బారిన పడకుండా రక్షిస్తుంది. ఇతర దీర్ఘకాలిక వ్యాధులను కూడా తొలగిస్తుంది. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో కాసేపు నానబెట్టండి. తర్వాత ఈ నీటిని అలర్జీ ఉన్న ప్రాంతంలో అప్లై చేయండి. ఈ రెమెడీని ప్రతిరోజూ చేయడం వల్ల దురద సమస్య నుండి త్వరగా ఉపశమనం పొందుతారు. అంతే కాదు ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలను తగ్గించడంలో కూడా మేలు చేస్తాయి. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో కాసేపు నానబెట్టండి. తర్వాత ఈ నీటిని అలర్జీ ఉన్న ప్రాంతంలో అప్లై చేయండి. ఈ రెమెడీని ప్రతిరోజూ చేయడం వల్ల దురద సమస్య నుండి త్వరగా ఉపశమనం పొందుతారు. అంతే కాదు ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలను తగ్గించడంలో కూడా మేలు చేస్తాయి. జుట్టు రాలడం లేదా తెల్ల జుట్టు సమస్యతో బాధపడుతుంటే, వెల్లుల్లి తొక్క నీరు ప్రయోజనకరంగా ఉంటుంది. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో ఉడకబెట్టి, ఆపై ఈ నీటితో మీ జుట్టును కడగాలి. లేదా స్ప్రే బాటిల్‌లో పోసుకుని జుట్టుకు, మాడుకు బాగా స్ప్రే చేసుకోవాలి. చుండ్రు, పేండ్లు వంటి సమస్యలతో బాధపడేవారు వెల్లుల్లి పేస్ట్‌లో కొంచెం నీళు కలిపి తలకు బాగా పట్టించాలి. మరొక పద్ధతి కూడా ఉంది. వెల్లుల్లి తొక్కను వేయించి పొడి చేసి కొబ్బరినూనెలో కలిపి జుట్టుకు రాసుకుంటే తెల్లజుట్టు వేరు నుండే నల్లగా మారడం ప్రారంభమవుతుంది. పాదాల వాపును తగ్గించడానికి మార్కెట్లో వివిధ రకాల నూనెలు అందుబాటులో ఉన్నప్పటికీ, మీరు వెల్లుల్లి తొక్కను ఉపయోగించడం ద్వారా ఈ నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. ఉదయం సాయంత్రం వెల్లుల్లి పొట్టులో తేనె వేసుకుని తీసుకుంటే ఆస్తమా నుంచి బయటపడొచ్చు. అలాగే కాళ్ల వాపుల నుండి కూడా వెల్లుల్లి పొట్టు రక్షిస్తుంది. ఇందుకోసం వెల్లుల్లి తొక్కను నీటిలో ఉడకబెట్టాలి. బాగా మరిగిన నీరు గోరు వెచ్చగా ఉన్నప్పుడు మీ పాదాలను ఆ నీటిలో ఉంచండి. క్రమంగా, పాదాల వాపు, నొప్పి నుండి ఉపశమనం పొందుతారు.

# షుగర్ లెవల్స్ రోజరోజుకూ పెరిగిపోతున్నాయా.. ఇలాచేస్తే కంట్రోల్ అవ్వడం ఖాయం!

ప్రస్తుత కాలంలో అనారోగ్య సమస్యలు ఎక్కువై పోతున్నాయి. కొత్త కొత్త సమస్యలు కూడా వస్తున్నాయి. ప్రస్తుత కాలంలో ఎక్కువగా అందరూ ఇబ్బంది పడే సమస్యల్లో డయాబెటీస్ కూడా ఒకటి. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. డయాబెటీస్ ఉన్నవారు ఖచ్చితంగా కొన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే ఈ వ్యాధి రోజురోజుకూ ముదిరి.. ప్రాణాల మీదకు తీసుకొస్తుంది. డయాబెటీస్‌కు ఇంకా సరైన మెడిసిన్ రాలేదు. కేవలం కొన్ని రకాల జాగ్రత్తలతో మాత్రమే నియంత్రణ చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను మీ డైట్‌లో చేర్చుకుంటే.. డయాబెటీస్‌ను కంట్రోల్ చేసుకోవచ్చు. మధుమేహాన్ని కంట్రోల్ చేసే ఆహారాల్లో పెరుగు కూడా ఒకటి. పెరుగు అనేది ఎంతో ఆరోగ్యకరమైనది. సరిగ్గా వాడుకుంటే పెరుగుతో ఎన్నో రకాల సమస్యలకు చెక్ పెట్టొచ్చని పలు అధ్యయనాల్లో తేలింది. పెరుగులో ఎన్నో పోషక విలువలు దాగి ఉన్నాయి. మరి ఇంత ఆరోగ్యకరమైన పెరుగుతో డయాబెటీస్‌ను ఎలా తగ్గించుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. పెరుగుతో షుగర్ కంట్రోల్.. పెరుగు శరీరానికి రక్షణ కవచంలా పని చేస్తుంది. చాలా మంది పెరుగును అన్నంతో కలిపి తింటారు. అలా కాకుండా.. డయాబెటీస్‌తో ఉన్నవారైనా, లేనివారైనా.. ప్రతిరోజూ ఒక కప్పు పెరుగును తినడం వల్ల డయాబెటీస్ బారిన పడకుండా ఉంటారు. ఉన్నవారు కూడా నెల రోజుల్లో తగ్గించుకోవచ్చని నిపుణులు వెల్లడించారు. ఇటీవల చేసిన కొన్ని అధ్యయనాల్లో ఈ విషయం బయట పడింది. కాబట్టి మీరు కూడా షుగర్ వ్యాధితో బాధ పడేవారు అయితే పైన చెప్పిన విధంగా ఫాలో అయి.. డయాబెటీస్‌ను కంట్రోల్ చేసుకోండి. పెరుగు తినడం వల్ల ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా చాలా ఉన్నాయి. పెరుగుతో ఇతర బెనిఫిట్స్: 1. పెరుగును తీసుకోవడం వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్య ఛాయలు, ముడతలు, మొటిమలు తగ్గి చర్మం కాంతివంతంగా తయారవుతుంది. అలాగే జుట్టు కూడా బలంగా, దృఢంగా ఉంటుంది. 2. నిత్యం పెరుగును తీసుకుంటే రక్తపోటు కంట్రోల్ అవుతుంది. అలాగే గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. 3. పెరుగును తీసుకోవడం వల్ల అన్ని రకాల పొట్ట సమస్యలు దూరం అవుతాయి. దీంతో మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది. 4. నిత్యం పెరుగు తీసుకోవడం వల్ల వెయిట్ లాస్ అవుతారు. పెరుగులో ఫైబర్ కారణంగా.. కొద్దిగా తిన్నా కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. కాబట్టి ఈజీగా వెయిట్ లాస్ అవుతారు. 5. అదే విధంగా శరీరంలో రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. పెరుగు తింటే తక్షణమే శక్తి అంది.. అలసట, నీరసం దూరం అవుతాయి.



## ఆమెతో పనిచేస్తే మాయలో పడిపోవాల్సిందే..!

### దర్శకుడు వాసన్‌బాల

'అలియాభట్ ఓ మాయ.. ఒక్కసారి ఆమెతో పనిచేస్తే ఆ మాయలో ఎవరైనా పడిపోవాల్సిందే. ఆమె ఆరా మనల్ని కూడా కమ్మేస్తుంది.' అంటున్నారు దర్శకుడు వాసన్‌బాల. ఇటీవలే అలియాతో ఆయన 'జిగ్రా' సినిమా తెరకెక్కించారు. ఫలితం ఆశించిన స్థాయిలో లేకపోయినా.. అలియాతో పనిచేశానన్న తృప్తి మాత్రం 'జిగ్రా' వల్ల లభించిందని ఆయన అన్నారు. ' 'జిగ్రా' సీరియస్ సబ్జెక్ట్. ఆ కథలో కామెడీ లేదు. కానీ సెట్ అంతా ఎప్పుడు కామెడీగా ఉండేది. కారణం అలియాభట్. తను నవ్వుతూ అందర్నీ నవ్విస్తూ ఓ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని క్రియేట్ చేయడం అలియా స్పెషాలిటీ. ఆమెతో ఒక్కసారి పనిచేశాక.. మళ్లీ ఇంకొకరితో పనిచేయడం చాలా కష్టం. ఎందుకంటే తనే గుర్తుకొస్తుంటుంది..' అంటూ మాట్లాడారు వాసన్‌బాలా. దీనిబట్టి అలియా మాయ ఏ రేంజ్‌లో ఉంటుందో అర్థంచేసుకోవచ్చు.



## నెంబర్‌వన్ స్థానంలో నిలిచిన కల్కి 2898 ఏడీ చిత్రం

ప్రముఖ ఎంటర్‌టైన్మెంట్ పోర్టల్ ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ ప్రతి సంవత్సరం దేశంలోని సినిమాల క్రేజ్ గురించి సర్వే నిర్వహించి.. మోస్ట్ పాపులర్ విభాగంలో టాప్ పొజిషన్‌లో ఉన్న సినిమాల జాబితాలను విడుదల చేస్తుందన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ఏడాది మోస్ట్ పాపులర్‌గా నిలిచిన సినిమాల జాబితాను ఐఎండీబీ విడుదల చేసింది. ఈ జాబితాలో ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీ చిత్రం అగ్ర స్థానంలో ఉండగా.. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ అందుకున్న 'స్త్రీ 2' రెండో స్థానంలో నిలిచింది. ఇక టాప్ టెన్‌లో ఉన్న సినిమాలు ఒకసారి చూసుకుంటే.! ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ 'కల్కి 2898 ఏడీ. ది గ్రేట్ లెజెండ్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, హీరోయిన్ దీపిక పదుకొనే వంటి గొప్ప యాక్టర్స్ నటించిన ఈ చిత్రం జూన్ 27 న ప్రపంచవ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకొవడమే కాకుండా.. రూ.1300 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం 2024 ఐఎండీబీ మోస్ట్ పాపులర్ సినిమా విభాగంలో టాప్ పోజిషన్‌లో నిలిచింది.




## అల్లు అర్జున్ బెయిల్‌పై 3కు వాయిదా

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో సినీనటుడు అల్లు అర్జున్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై అల్లు అర్జున్‌కి బెయిల్ ఇవ్వొద్దంటూ చిక్కడపల్లి పోలీసులు కౌంటర్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ రెండు పిటిషన్‌లపై నేడు విచారణ జరిగింది. అల్లు అర్జున్ తరఫు లాయర్‌లు బెయిల్ మంజూరు చేయాలంటూ తమ వాదనలు ధర్మాసనంకు వినిపించారు. అయితే ఇరు పక్షల వాదానలు విన్న నాంపల్లి కోర్టు.. తీర్పును జనవరి 3కు వాయిదా వేసింది. పుష్ప2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొకిసలాట ఘటనలో పోలీసులు ఇటీవల అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే అదే రోజు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. నాలుగు వారాలపాటు ఈ బెయిల్‌ను మంజూరుచేసిన కోర్టు రూ.50 వేల వ్యక్తిగత బాండ్లు చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్‌కు సమర్పించాలని ఆదేశించింది. మరోవైపు నాంపల్లి కోర్టు అతడికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. తాజాగా ఈ రిమాండ్ ముగియడంతో అదే రోజు ఆయన వర్చువల్‌గా కోర్టుకు హాజరయ్యారు. అప్పుడే అల్లు అర్జున్ తరఫు న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా పడింది. అయితే నాంపల్లి కోర్టు నేడు విచారణ చేపట్టి.. తీర్పును జనవరి 03కి వాయిదా వేసింది.

## బన్నీ అరెస్టును సమర్థించిన పవన్ కళ్యాణ్

### రేవంత్‌రెడ్డి స్థానంలో ఎవరు ఉన్న అలానే చేస్తారు

పుష్ప 2 విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై తొలిసారి స్పందించారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఆయన మాట్లాడుతూ.. గోటితో పోయేదాన్ని గొడ్డలి దాకా తెచ్చారు. థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన అనంతరం ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించాల్సింది. ఈ విషయంలో మానవతా దృక్పథం లోపించనట్లైంది. ఈ ఘటన జరిగిన తర్వాత అల్లు అర్జున్ సంతాపం తెలపకున్న.. చిత్రబృందం అయిన సంతాపం తెలపాల్సింది. సీఎం రేవంత్ రెడ్డి పేరు అల్లు అర్జున్ మర్చిపోవడంతో అతడిని అరెస్ట్ చేశారు అనడం సరికాదు. బన్నీ స్థానంలో రేవంత్ ఉన్న అలాగే అరెస్ట్ చేస్తారు. చట్టం ఎవరికీ చుట్టం కాదని.. ఈ విషయాన్ని గుర్తు చేసుకోవాలంటూ పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారు.





## వైవిధ్యభరితమైన పాత్రలో వస్తున్న అనుష్క 'ఘాటీ'

కెరీర్ బిగినింగ్‌లో గ్లామర్ పాత్రల్లో ఓ వెలుగు వెలిగింది అనుష్క. అయితే.. 'అరుంధతి' తర్వాత ఆమె నుంచి రెగ్యులర్ గ్లామర్ పాత్రలు కాకుండా, అభినయానికి ఆస్కారమున్న పాత్రల్నే ఆడియన్స్ ఆశించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఆమె చేసిన వేదం, బాహుబలి ఫ్రాంచైజీ, రుద్రమదేవి, సైజ్ జీరో, భాగమతి, నిశ్శబ్దం, మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాలు ఆమెను నటిగా గౌరవప్రదమైన స్థానంలో కూర్చోబెట్టాయి. ఆ వరుసలో ఆమె చేస్తున్న మరో వైవిధ్యమైన సినిమానే 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఉత్తరాంధ్ర గంజాయి తోటల నేపథ్యంలో సాగే విభిన్న కథాచిత్రమని తెలుస్తున్నది. ఇందులో అనుష్క పాత్ర ఊహలకు అతీతంగా ఉంటుందని సమాచారం. ఇటీవల విడుదలైన టీజర్‌లో.. అనుష్క బస్‌లో ఓ వ్యక్తిని మర్డర్ చేసే సన్నివేశం సినిమాపై అంచనాలు పెంచేసింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ 80 శాతం పూర్తయింది. ట్కెమాక్స్ షూట్ మాత్రమే మిగిలివుంది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా నడుస్తున్నది. జనవరి చివరివారం నుంచి ట్కెమాక్స్ షూట్ ఉంటుందని తెలుస్తున్నది. ఏప్రిల్ 18న చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సాయిమాధవ్ బుర్రా ఈ సినిమాకు సంభాషణలు అందిస్తున్న విషయం తెలిసిందే.



## ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపిన నాగచైతన్య దంపతులు

ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్‌లో భాగంగా.. దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావుపై ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. మన్ కీ బాత్ 117వ ఎసిపోడ్‌లో అక్కినేని నాగేశ్వరరావు గురించి ప్రధాని మోడీ మాట్లాడుతూ.. అక్కినేని తన కృషితో తెలుగు సినిమాను శిఖరాగ్రాన నిలబెట్టారని ఆయన కొనియాడారు. భారతీయ సంస్కృతి, వారసత్వ విలువలు ఆయన సినిమాల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయని మోదీ మన్ కీ బాత్‌లో గుర్తుచేసుకున్నారు. ఏన్ఆర్‌పై మోదీ మాట్లాడటంతో తెలుగువారంతా ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఇదిలావుంటే.. మోడీ చేసిన వ్యాఖ్యలపై అక్కినేని నాగచైతన్య, శోభితా దుళిపాళ దంపతులు స్పందించారు. ప్రధాని మోడీకి కృతజ్ఞతలు చెబుతూ.. సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. అక్కినేని నాగేశ్వరరావు కళా నైపుణ్యాన్ని, తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని మీరు అభినందించడం ఎంతో ఆనందంగా ఉంది. మీ నుంచి ప్రశంసలు పొందడం మా అదృష్టం. మీకు హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ నాగ చైతన్య, శోభిత రాసుకోచ్చారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com